ఖుర్‌ఆన్, మన ప్రవక్త, వారి అనుచరులు మరియు మన మహాత్ముల
విజ్ఞాన వాహకం

మాస పత్రిక

పైగామ్ ఎ హిదాయత్

(దైవసందేశం)

VOLUME 1 ISSUE 8,9 AUG-SEP 2013

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

పర్యవేక్షకులు

మౌలానా **ముహమ్మద్ అబ్దుల్ ఖవీ** సాహబ్

నాజిమ్, ఇదారా అష్రఫుల్ ఉలూమ్

చందా వివరాలు

సంచిక వెల - రూ 20/- సంవత్సర చందా - రూ 200/-

నేను, ముహమ్మద్ అబ్దుల్ ఖవీ, ప్రింట్ లైన్ ప్రింటర్స్ నుండి ఈ పత్రికను ముద్రించి ఇదారా అష్రఫుల్ ఉలూమ్ ట్రస్ట్, హైదరాబాదు తరుపున ప్రవేశ పెడుతున్నాను.

Published at:17-1-391/M/13, Khaja Bagh Colony, Saidabad, Hyderabad - 59. Phone: 040-24070681 Fax: 040-24071131: 7702234385

www.idara.info E-mail: paigamehidayath@yahoo.com

విషయ సూచిక

1.	అల్లాహ్ యొక్క ప్రవచనాలు	ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్	3
2.	దర్సె ఖుర్ఆన్	ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్	7
3.	హదీసు ఆణిముత్యాలు	ముహమ్మద్ మంజూర్ నోమానీ రెహ్	11
4.	ఇస్లామీ చరిత్ర-1		13
4.	ఇస్లామీ చరిత్ర-3		15
7.	హజ్ ఆదేశం	మౌలానా మంజూర్ నోమానీ రెహ్	16
8.	మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి జీవిత చరిత్ర	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	22
9..	అకాయిదె ఇస్లాం (తెలుగులో)		25
11.	అకాయిదె ఇస్లాం (ఉర్దూలో)		27
12.	25		
13.	జికిరె హబీబ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	29
14.	మీ ప్రశ్నలు-మా జవాబులు	ముఫ్తీ సాబిర్ సాహబ్	31
15.	హజ్	మౌలానా అబ్దుల్ కరీమ్ పారెఖ్	34

ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు చిరునామా

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్, 17-1-391/2k/11, ఖాజా బాగ్ కాలనీ, సయీదాబాదు,

హైదరాబాదు - 500059. ఫోను నం. 7702234385

అల్లాహ్ యొక్క ప్రవచనాలు

ముఫ్తీ ముహమ్మద్ తకీ ఉస్మానీ సాహబ్

సూరతుల్ ముతఫ్ఫిఫీన్

ఈ సూరత్ మక్కీ అంటే మక్కాలో అవతరించింది.

ఈ సూరత్‌లో 36 ఆయత్‌లు మరియు ఒక రుకూ ఉన్నాయి.

బిస్ మిల్లాహిర్ రెహ్మాన్ నిర్రహీమ్

అల్లాహ్ పేరుతో మొదలు పెడుతున్నాను ఎవరైతే కరుణించేవాడో, అమితమైన కరుణా స్వభావం కలవాడో

1. వైలుల్ లిల్ ముతఫ్ఫిఫీన్ ,

తూలికల్లూ కొలతల్లో తక్కువ చేసేవారి పరిస్థితి చాలా భయానకంగా ఉంటుంది

2. అల్లజీన ఇజక్‌తాలూ అలన్ నాసి యస్‌తౌఫూన్ .

వారు(ఎటువంటి వారంటే) ఇతరుల దగ్గర నుండి ఏదైనా తీసుకునేటప్పుడు (మాత్రం) సరిగ్గా కొలిచి తీసుకుంటారు.

3. వ ఇజా కాలూహుమ్ అవ్ వజనూ హుమ్ యుఖ్‌సిరూన్ .

మరియు, ఇతరులకు తూచిగానీ కొలిచిగానీ ఇచ్చేటప్పుడు మాత్రం తగ్గించి ఇస్తారు.

% పై ఆయత్‌లలో, ఎవరైతే తమకు రావలసిన వాటిలో మాత్రం నయాపైసా కూడా వదలకుండా మొత్తం వసూలు చేస్తారో మరియు అదే ఇతరులకు వారి హక్కును ఇవ్వడానికి మాత్రం పిసినారి తనం చూపిస్తారో వారు నాశనం అవుతారని చెప్పబడిఉంది. ఈ శిక్ష తూలికలు కొలతల్లో తక్కువ చేసేవారికే కాదు. అన్ని రకాల హక్కులలో తక్కువ చేసేవారి గురించి ఇక్కడ చెప్పబడి ఉంది.

అరబీలో తక్కువ చేయడాన్ని 'తక్‌ఫీఫ్' అంటారు. అందుకే ఈ సూరహ్ యొక్క పేరు 'ముతఫ్ఫిఫీన్' అంటే తక్కువ చేసేవారు అని పేర్కొనబడినది.

4,5. అలా యజున్ను ఉలాయిక అన్న హుమ్ మబ్‌ఊసూన్, లి యౌమిన్ అజీమ్,

ఒకానొక మహత్తరమైన రోజు వీరికి తిరిగి ప్రాణం పోసి లేపబడతారు, అని వీరు ఆలోచించరా!

6. యౌమ యకూనున్ నాసు లి రొబ్బిల్ ఆలమీన్.

ఏ రోజైతే అందరూ సమస్త లోకాల ప్రభువు ముందు నిలబడతారో.

7. కల్లా ఇన్న కితాబల్ ఫుజ్జారి లఫీ సిజ్జీన్.	నమ్ము, కచ్చితంగా ! చెడువారి పాపాల చిట్టా (అంటే నామ ఎ ఆమాల్) సిజ్జీన్‌లో ఉంది.

% సిజ్జీన్ అంటే కారాగారం అని అర్థం. ఆ చోట చనిపోయిన వారి ఆత్మలు ఉంచబడతాయి. వాటితో పాటుగా వారి యొక్క రికార్డులు కూడా ఉంచబడతాయి.

8. వ మా అద్‌రాక మా సిజ్జీన్.	మరియు (అసలు) సిజ్జీన్ (దీనిలో ఉంచబడిన రికార్డుల గురించి) నీకు ఏమి తెలుసు?
9. కితాబుమ్ మర్‌కూమ్.	అది ఒక లిఖితపూర్వపు దస్త్రము (రాసి ఉంచిన పుస్తకము).
10. వైలుయ్ం యౌమయిజిల్ లిల్ ముకజ్జిబీన్,	ఆ రోజు, వాస్తవాన్ని తోసిపుచ్చేవారికి నాశనమే జరుగుతుంది.
11. అల్లజీన యుకజ్జిబీన బియౌమిద్దీన్.	ఎవరైతే ప్రతిఫలం ఇచ్చే రోజు ఒక అబద్ధం అని కొట్టిపారేస్తారో.
12. వమా యుకజ్జిబు బిహీ ఇల్లా కుల్లు ముఅ్తదిన్ అసీమ్,	మరియు ఎవరైతే హద్దు దాటి ప్రవర్తిస్తారో (తప్పులు చేస్తారో) వాళ్ళే కొట్టిపారేస్తారు.
13. ఇజా తుత్‌లా అలైహి ఆయాతునా కాల అసాతీరుల్ అవ్వలీన్.	వారికి మా ప్రవచనాలు చదివి వినిపించినప్పుడు, 'ఇవన్నీ పూర్వీకుల కట్టు కథలు' అని కొట్టిపారేస్తారు.
14. కల్లా బల్, రాన అలా కులూబిహిమ్ మా కానూ యక్‌సిబూన్.	అలా కానే కదు. (అసలు విషయం ఏమిటంటే) వీరు చేసే పనుల వల్ల వీరి మనసులు తుప్పు పట్టి పోయాయి.
15. కల్లా ఇన్నహుమ్ అన్ రొబ్బిహిమ్ యౌమయిజిల్ల మహ్‌జూబూన్.	అలా కాదు కానీ, అసలు విషయం ఏమిటంటే! వీరు తమ ప్రభువు యొక్క దర్శన భాగ్యం నుండి దూరమైపోతారు.
16. సుమ్మ ఇన్నహుమ్ ల సాలుల్ జహీమ్	తరువాత వీరు నరకానికి వెళ్ళ వలసి ఉంటుంది
17. సుమ్మ యుకాలు హాజల్లజీ కున్‌తుమ్ బిహీ తుకజ్జిబూన్	తరువాత, వారితో, 'ఇది అదే! దేనినైతే మీరు అబద్ధం అని కొట్టిపారేసేవారో,' అని చెప్పబడుతుంది.
18. కల్లా ఇన్న కితాబల్ అబ్‌రారి లఫీ ఇల్లియ్యీన్	నమ్ము! మంచి వారి కర్మల చిట్టా(నామె ఆమాల్) ఇల్లియ్యీన్ లో ఉంటుంది.

% ఇల్లియ్యీన్ అంటే పై అంతస్థు అని అర్థం. చనిపోయిన తరువాత పుణ్యాత్ముల ఆత్మలు ఇక్కడికి పంపబడతాయి. మరియు అక్కడే వారి కర్మల చిట్టా కూడా ఉంటుంది.

19. వ మా అద్‌రాక మా ఇల్లియ్యూన్	మరియు ఇల్లియ్యూన్ (అందులో ఉంచిన రికార్డుల గురించి) నీకు ఏమి తెలుసు?
20. కితాబుమ్ మర్‌కూమ్	అది రాసి పెట్టి ఉంచిన ఒక పుస్తకము.
21. యష్‌హదుహుల్ ముకర్రబూన్	(ఆ పుస్తకాన్ని) దానిని సన్నిహితులైన దైవదూతలు చూస్తూ ఉంటారు.

మోమిన్‌ల చిట్టా పుణ్యాలతో నిండి ఉంటుంది కనుక దాని గౌరవార్థం సన్నిహితులైన దైవదూతలు చూస్తూ ఉంటారు. చూస్తూ ఉండడమంటే కాపలా కాయడం అని అర్థం.

22. ఇన్నల్ అబ్‌రారల లఫీ నయీమ్	నమ్ము! పుణ్యం చేసినవారు కటాక్షాలలో(స్వర్గంలో) ఉంటారు.
23. అలల్ అరాయికి యన్‌జురూన్	విశ్రాంతి గొలిపే ఎత్తైన ఆసనాలపై కూర్చుని అక్కడి దృశ్యాలను చూస్తూ ఉంటారు.
24. తఅ్‌రిఫు ఫీ వుజూహిహిమ్ నజ్‌రతన్ నయీమ్	(వారికి ప్రసాదించబడిన) కటాక్షాల వల్ల వారి ముఖాలపై తేజస్సును, నవ్వును ప్రత్యక్షంగా చూడగలరు.
25. యుస్‌కౌన మిర్ రహీకిమ్ మఖ్‌తూమ్	వారికి సీలు వేయబడిన మద్యం అందించడం జరుగుతుంది.
26. ఖితాముహూ మిస్‌క్. వ ఫీ జాలిక ఫల్ యతనాఫసిల్ ముతనాఫిసూన్	ఆ సీలు ముష్క్(అంటే కస్తూరితో) చేయబడి ఉంటుంది. మరియు, అసలు (దేని గురించైనా పోటీ పడాలంటూ) దీని కోసమే పోటీ పడాలి.
27. వ మిజాజుహూ మిన్ తస్‌నీమ్	ఈ మద్యంలో (స్వర్గ వాసులకు ఇవ్వబడే మద్యంలో) తస్‌నీమ్ యొక్క నీరు కలపబడుతుంది.

తరువాతి ఆయత్‌లో వివరించినట్లుగా, తస్‌నీమ్, స్వర్గంలోని ఒక చలమ. చలమ అంటే పొరలలో నుండి వెలుపలకి వచ్చే నీరు అని అర్థం. స్వర్గంలో ప్రసాదించబడే మద్యంలో తస్‌నీమ్ కలపగానే ఆ మద్యం యొక్క రుచి మరియు ఆస్వాదన మరింత ఎక్కువ అవుతుంది.

28. ఐనైఁ యష్‌రబు బిహల్ ముకర్రబూన్	ఆ చలమ నుండి అల్లాహ్ యొక్క సన్నిహితులైన దాసులు మాత్రమే త్రాగగలరు.
29. ఇన్నల్లజీన అజ్‌రమూ కానూ మినల్లజీన ఆమనూ యజ్‌హకూన్	(ఈ ఇహ లోకంలో) నేరస్థులు, పవిత్రులను చూసి ఎగతాళి చేసేవారు.
30. వ ఇజా మర్రూ బిహిమ్ యతగా-	మరియు వారి దగ్గరనుండి వెళ్ళేటప్పుడు, ఒకరికి

మజ్నూన్	ఒకరు కళ్ళతో సైగలు చేసుకుంటూ వెళ్ళేవారు.
31. వ ఇజన్‌c కొలబూ ఇలా అహ్లి-హిమున్‌c కొలబూ ఫకిహీన్	మరియు (అంతేకాక) తమ తమ ఇంటి వారి వద్దకు వెళ్ళేటప్పుడు కూడా హేళన చేస్తూ వెళ్ళేవారు.
32. వ ఇజా రౌ ఔ హుమ్ కాలూ ఇన్నహౌ ఉలాయి ల జాల్లూన్	మరియు వారిని (మోమిన్‌లను) చూసినప్పుడు, కచ్చితంగా వీరు తప్పుడు దారి పట్టిన వారు అని అనేవారు.
33. వ మా ఉర్‌సిలూ అలైహిమ్ హాఫిజూన్	నిజానికి, వీరిని (నేరస్థులను) వారి (మోమిన్‌ల) పర్యవేక్షకులను చేసి పంపలేదు కదా.
34. ఫల్ యౌమల్లజీన ఆమనూ మినల్	చివరకు, ఈ రోజు, విశ్వాసులు (మోమిన్‌లు) అవిశ్వాసులను చూసి నవ్వుతూ ఉంటారు.
35. అలల్ అరాయికి యన్‌c జురూన్	హాయి గొలిపే ఆసనాలపై కూర్చుని తిలకిస్తూ ఉంటారు
36. హల్ సువ్విబల్ కుఫ్ఫారు మా కానూ	(వేటిని చూస్తుంటారంటే) అవిశ్వాసులు చేసిన పనులకు తగిన సాస్తి దొరకడాన్ని (చూస్తూ ఉంటారు)

జిల్ హజ్జ్ యొక్క మొదటి పది రోజులు

హదీసులో జిల్ హజ్జ్ యొక్క మొదటి పది రోజులు మరియు మొదటి పది రాత్రుల పుణ్యాల గురించి చెప్పబడింది. మనందరి ప్రభువైన అల్లాహ్ తఆలా ఈ పది రాత్రుల పై ప్రమాణం చేసారు. దీనితో మనము ఈ పది రోజులు ఎంత ముఖ్యమైనవో అర్థం చేసుకోవచ్చు.(సూరహ్ అల్ ఫజ్ర్: 2)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఒక హదీసులో ఇలా ఉపదేశించారు, 'ఈ పది రోజులలో చేసిన మంచి పనులు అల్లాహ్‌కు ఎంత ఇష్టమంటే ఇతర దినాలలో చేసిన వాటికంటే చాలా ప్రీతి పాత్రమైనవి.

సహాబా రజియల్లాహు అన్హుమ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ఇలా అడిగారు, 'ఓ ప్రవక్తా! జిహాద్ కూడా ఈ పది రోజుల్లో చేసిన కార్యాలకు సమానం కాదా?'

దానికి జవానుగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు, 'అవును. జిహాద్ కూడా ఈ పది రోజుల్లో చేసిన మంచి కార్యాలతో సమానం కాదు కానీ ఆ వ్యక్తి ఎవరైతే జిహాద్ కోసం తీసుకెళ్ళినవి తిరిగి తీసుకురాలేదో (అంటే జీవం, తీసుకువెళ్ళిన సామగ్రి అంటే షహీద్ అయి వచ్చాడో) అతని తప్ప' అని సెలవిచ్చారు. (బుఖారీ షరీఫ్: 1/132)

దర్సె ఖుర్ఆన్

ముఫ్తీ తఖీ ఉస్మానీ సాహబ్ (దామత్)

సూరతుల్ ముతఫ్ఫిఫీన్

యె సూరత్ మక్కీ హై. ఇస్ మెం 36 ఆయత్ ఔర్ ఏక్ రుకూ హై.

బిస్ మిల్లాహిర్ రెహ్మాన్ నిర్రహీమ్

షురూ అల్లాహ్ కె నామ్ సె జొ సబ్ పర్ మెహెర్బాన్ హై, బహుత్ మెహెర్బాన్ హై.

1. **వైలుల్ లిల్ ముతఫ్ఫిఫీన్ ,**	బడీ ఖరాబీ హై నాప్ తోల్ మెం కమీ కర్నె వాలోం కీ
2. **అల్లజీన ఇజక్తాలూ అలన్ నాసి యస్తౌఫూన్ .**	జిన్ కా హాల్ యె హై కె జబ్ వొ లోగోం సె ఖుద్ కోయీ చీజ్ నాప్ కర్ లేతే హైం తొ పూరీ పూరీ లేతే హైం.
3. **వ ఇజా కాలూహుమ్ అవ్ వజనూహుమ్ యుఖ్సిరూన్ .**	ఔర్ జబ్ వొ కిసీ కొ నాప్ కర్ యా తోల్ కర్ దేతే హైం తొ ఘటా కర్ దేతే హైం

% ఇన్ ఆయతోం మెం ఉన్ లోగోం కేలియె బడీ సఖ్త్ వఈద్ బయాన్ ఫర్మాయీ గయీ హై జొ దూసరోం సె అప్నా హక్ వసూల్ కర్నె మెం తొ బడీ సర్గర్మీ దిఖాతే హైం, లేకిన్ జబ్ దూసరోం కా హక్ దేనే కా వక్త్ ఆతా హై తొ డండీ మార్తే హైం. యె వఈద్ సిర్ఫ్ నాప్ తోల్ హీ సే ముతాల్లిక్ నహీం హై, బల్కె హర్ కిసమ& కె హుకూక్ కొ షామిల్ హై.

ఔర్ ఇస్ తరహ్ డండీ మార్నె కొ అరబీ మెం తత్ఫీఫ్ కెహతే హైం, ఇసీ లియె ఇస్ సూరత్ కా నామ్ తత్ఫీఫ్ హై.

4,5. **అలా యజున్ను ఉలాయిక అన్నహుమ్ మబ్ఊసూన్, లి యౌమిన్ అజీమ్,**	క్యా యె లోగ్ నహీం సోచ్తే కె ఉన్హేం ఏక్ బడీ జబర్దస్త్ దిన్ మెం జిందా కర్కె ఉఠాయా జాయేగా?
6. **యౌమ యకూనున్ నాసు లి రొబ్బిల్ ఆలమీన్.**	జిస్ దిన్ సబ్ లోగ్ రొబ్బుల్ ఇజ్జత్ కె సామ్నె ఖడె హోంగె
7. **కల్లా ఇన్న కితాబల్ ఫుజ్జారి లఫీ సిజ్జీన్.**	హర్ గిజ్ ఐసా నహీం చాహియె! యకీన్ జానో కె బద్కార్ లోగోం కా నామె ఆమాల్ సిజ్జీన్ మెం హై

% సిజ్జీన్ కె లఫ్జీ మానె ఖైద్ జానె కె హైం. యె ఉస్ జగహ్ కా నామ్ హై జహాం మర్నె కె బాద్ కాఫిరోం కీ రూహోం కొ రఖా జాతా హై. వహీం పర్ ఉన్ కా ఆమాల్ నామా భీ మౌజూద్ రెహెతా హై.

8. వ మా అద్‌రాక మా సిజ్జీన్.	ఔర్ తుమ్హెం క్యా మాలూమ్ కె సిజ్జీన్ (మెం రఖా హువా ఆమాల్ నామా) క్యా చీజ్ హై?
9. కితాబుమ్ మర్‌కూమ్.	వొ ఏక్ లిఖీ హువీ కితాబ్ హై.
10. వైలుయ్యౌమయిజిల్ లిల్ ముకజ్జిబీన్,	ఉస్ దిన్ బడీ ఖరాబీ హోగీ, హక్ కొ ఝుట్‌లానె వాలోం కీ
11. అల్లజీన యుకజ్జిబీన బియౌమిద్దీన్.	జొ జజా ఔర్ సజా కె దిన్ కొ ఝుట్‌లాతేం హైం
12. వమా యుకజ్జిబు బిహీ ఇల్లా కుల్లు ముఅ్‌తదిన్ అసీమ్,	ఔర్ ఉస్ దిన్ కొ వహీ ఝుట్‌లాతా హై జొ హద్ సె గుజరాహువా గునెహ్‌గార్ హె
13. ఇజా తుత్‌లా అలైహి అయాతునా కాల అసాతీరుల్ అవ్వలీన్.	ఉసె జబ్ హమారీ ఆయతేం పఢ్ కర్ సునాయీ జాతీ హోం తొ వొ కెహెతాహో కె యె తొ పిఛిలె లోగోం కె అఫ్‌సానే హై
14. కల్లా బల్, రాన అలా కులూబిహిమ్ మా కానూ యక్‌సిబూన్.	హర్ గిజ్ నహీం, బల్కె జొ అమల్ యె కర్తె రహే హైం ఉస్ నె ఇన్ కె దిలోం పర్ జంగ్ ఛడాదియా హై
15. కల్లా ఇన్నహుమ్ అన్ రొబ్బిహిమ్ యౌమయిజిల్ల మహ్‌జూబూన్.	హర్ గిజ్ నహీం, హకీకత్ యె హై కె యె లోగ్ ఉస్ దిన్ అప్నె పర్‌వర్ దిగార్ కె దీదార్ సె మెహ్‌రూమ్ హోంగె.
16. సుమ్మ ఇన్నహుమ్ ల సాలుల్ జహీమ్	ఫిర్ ఉన్ కొ దోజఖ్ మెం దాఖిల్ హోనా పడేగా
17. సుమ్మ యుకాలు హాజల్లజీ కున్‌తుమ్ బిహీ తుకజ్జిబూన్	ఫిర్ కహా జాయేగా కె, యె హై వొ చీజ్ జిస్ కొ తుమ్ ఝుట్‌లాయా కర్తె థె
18. కల్లా ఇన్న కితాబల్ అబ్‌రారి లఫీ ఇల్లియ్యీన్	ఖబర్‌దార్, నేక్ లోగోం కా ఆమాల్ నామా ఇల్లియ్యీన్ మెం హై

% ఇల్లియ్యీన్ కె లఫ్జీ మానె బాలా ఖానోం కె హై. యె ఉస్ జగహ్ కా నామ్ హై జహాం మోమినోం కీ రూహేం మర్నె కె బాద్ భేజీ జాతీ హైం. ఔర్ వహీం పర్ ఉన్ కా ఆమాల్ నామా భీ రెహెతా హై.

19. వ మా అద్‌రాక మా ఇల్లియ్యీన్	ఔర్ తుమ్హె క్యా మాలూమ్ కె ఇల్లియ్యీన్(మెం

	రఖా హువా ఆమాల్ నామా) క్యా చీజ్ హై.
20. కితాబుమ్ మర్కూమ్	వొహ్ ఏక్ లిఖీ హువీ కితాబ్ హై.
21. యష్హదుహుల్ ముకర్రబూన్	జిసె ముకర్రబ్ ఫరిష్తె దేఖ్తె హైం.

మోమినోం కా ఆమాల్ నామా చూంకె నేకియోం పర్ ముష్తమిల్ హెూతా హై, ఇస్ లియె ముకర్రబ్ ఫరిష్తె ఉస్ కీ ఏజాజ్ వ ఇక్రామ్ కె తౌర్ పర్ ఉసె దేఖ్తె హైం, ఔర్ దేఖ్నే కా మత్లబ్ ఉస్ కీ నిగ్రానీ భీ హెూ సక్తా హై.

22. ఇన్నల్ అబ్రార లఫీ నయీమ్	యకీన్ జానోం కె నేక్ లోగ్ బడీ నియమతోం మెం హెూంగె
23. అలల్ అరాయికి యన్జురూన్	ఆరామ్ దాహ్ నషిష్తోం పర్ బైఠె నజారా కర్ రహే హెూంగె.
24. తత్రిఫు ఫీ వుజూహిహిమ్ నజ్రతన్ నయీమ్	ఉన్ కె చెహెరోం పర్ నియమతోం మెం రెహెనె సె జొ రోనక్ ఆయేగీ (తుమ్ ఉసె సాఫ్ పెహెచాన్ లోగె)
25. యుస్కౌన మిర్ రహీకిమ్ మఖ్తూమ్	ఉన్హై ఐసీ ఖాలిస్ షరాబ్ పిలాయీ జాయేగీ జిస్ పర్ మొహర్ లగీ హెూగీ
26. ఖితాముహూ మిస్క్. వ ఫీ జాలిక ఫల్ యతనాఫసిల్ ముతనాఫిసూన్	ఉస్ కీ మొహర్ భీ ముష్క్ హీ ముష్క హెూగీ-ఔర్ యహీ వొ చీజ్ హై జిస్ పర్ లల్చానే వాలోం కొ బడ్ చెడ్ కర్ లల్చానా చాహియె
27. వ మిజాజుహూ మిన్ తస్నీమ్	ఔర్ ఉస్ షరాబ్ మెం తస్నీమ్ కా పానీ మిలా హువా హెూగా

జైసాకె అగ్లీ ఆయత్ మెం ఆరహా హై, తస్నీమ్ జన్నత్ కె ఏక్ చెష్మె కా నామ్ హై. ఉస్ కా పానీ జబ్ ఉస్ షరాబ్ మెం మిలేగా తొ ఉస్ కె జాయికా ఔర్ లుత్ఫ్ మెం బహుత్ ఇజాఫా కర్ దేగా.

28. ఐనైం యష్రబు బిహల్ ముకర్రబూన్	జొ ఏక్ ఐసా చెష్మా హై కె జిస్ సె అల్లాహ్ కె ముకర్రబ్ బందె పానీ పీయేంగె.
29. ఇన్నల్లజీన అజ్రమూ కానూ మినల్ల-జీన ఆమనూ యజ్హకూన్	జొ లోగ్ ముజిరిమ్ థె, వొ ఈమాన్ వాలోం పర్ హసా కర్తె థె.
30. వ ఇజా మర్రూ బిహిమ్ యతగా-మజూన్	ఔర్ జబ్ ఉన్ కె పాస్ సె గుజర్ తె థె, తొ ఏక్ దూస్రే కొ ఆఖోం హీ ఆంఖోం మెం ఇషారె కర్తె థె.
31. వ ఇజన్ం కొలబూ ఇలా అహ్లి-హిమున్ం కొలబూ ఫకిహీన్	ఔర్ జబ్ అప్నె ఘర్ వాలోం కె పాస్ లౌట్ కర్ జాతె థె, తొ దల్ లగీ కర్తె హువె జాతె థె.
32. వ ఇజా రొ ఔ హుమ్ కాలూ ఇన్నహా	ఔర్ జబ్ ఇన్ (మొమినోం) కొ దేఖ్తె తొ కెహెతె కె

ఉలాయి ల జాల్లూన్	ఏ లోగ్ యకీనన్ గుమ్రాహ్ హై
33. వ మా ఉర్‌సిలూ అలైహిమ్ హాఫిజూన్	హాలాంకె ఉన్కో ఉన్ ముసల్మానోం పర్ నిగ్రాం బనా కర్ నహీం భేజా గయా థా
34. ఫల్ యౌమల్లజీన ఆమనూ మినల్	ఆఖిర్ హెూగా యె కె ఆజ్ ఈమాన్ లానే వాలేం , కాఫిరోం పర్ హస్ రహేం హెూంగె
35. అలల్ అరాయికి యన్‌ం జురూన్	ఆరామ్ దా నషిష్తోం పర్ బైఠే హువె దేఖ్ రహే హెూంగె
36. హల్ సువ్విబల్ కుఫ్ఫారు మా కానూ	కె కాఫిర్ లోగోం కొ వాకయీ ఉన్ కామోం కా బదలా మిల్ గయా జొ వొ కియా కర్తే థె.

జిల్ హజ్జ్ దశకం – అరఫ ఉపవాసం

హజ్రత్ అబూ హురైరా రజియల్లాహు అన్హు గారు నివేదించిన ప్రకారము, దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా సెలవిచ్చారు, 'జిల్ హజ్జ్ దశకంలో చేసిన ఆరాధనలు ఎంతగా ప్రీతికరమైనవంటే, మరే ఇతర దినాలలో చేసిన ఆరాధనలు కూడా అంత ప్రీతికరమైనవి కావు.

(అంటే, జిల్ హజ్జ్ మాసంలోని మొదటి తొమ్మిది రోజుల ప్రార్ధనలు మరియు ఆరాధనలు, అల్లాహ్‌కు ఎంత ఇష్టమంటే మరే ఇతర దినాలలో చేసిన ఆరాధనలు మరియు ప్రార్ధనల కంటే ప్రీతి కరం)

ఈ దశకంలో పాటించే ఒక్కొక్క రోజా(ఉపవాసం), సంవత్సరం మొత్తం పాటించే రోజాలకు సమానం. ఇందులోని ప్రతీ రాత్రి ఆచరించే నఫిల్‌లు షబె ఖద్ర్‌లో ఆచరించే నఫిల్‌లతో సమానం. (జామె తిర్మిజీ)

వివరణ: జిల్ మొదటి దశకం అంటే ఒకటవ తేదీ నుండి తొమ్మిదవ తేదీ వరకే. ఎందుకంటే, పండుగ రోజు రోజా పాటించకూడదు.

మరొక హదీసులో హజ్రత్ ఖతాదా రజియల్లాహు అన్హు గారు నివేదించిన ప్రకారము, దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా ప్రవచించారు, 'అరఫా నాటి రోజా(అంటే జిల్ హజ్జ్ మాసం 9వ తేదిన ఉపవాసం ఉంటే) , దాని ముందు సంవత్సరం మరియు దాని తరువాతి సంవత్సరంలో చేయబడిన పాపాల పరిహారంగా ఉపకరిస్తుంది అని నేను అల్లాహ్ పట్ల ఆశ కలిగి ఉన్నాను'.

హదీసు ఆణిముత్యాలు

మౌలానా ముహమ్మద్ మంజూర్ నోమానీ (రహ్)

నఫిల్ రోజాలు

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ అల్ ఆస్ గారు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తనకు ఇలా ఉపదేశిస్తూ అన్నారు అని నివేదించారు,

'నువ్వు పగలంతా రోజా పాటిస్తూ, రాత్రంతా నఫిల్ నమాజులు చువుతూ జాగారం చేస్తున్నావా? (ఇది నిజమేనా) అని ప్రశ్నించారు.

దానికి నేను, 'అవును దైవ ప్రవక్తా! అలాగే చేస్తున్నాను' అని విన్నవించుకున్నాను.

అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు, 'ఈ పద్ధతిని విడిచి పెట్టు. రోజాలు పాటించు. కాని మధ్యలో నాగాలు కూడా చేస్తూ ఉండు. (అంటే మధ్యలో విడిచి పెడుతూ ఉండు) అలాగే రాత్రులు నమాజులు కూడా చేయి. అలాగే విశ్రాంతి కూడా తూసుకో. ఎందుకంటే నీ శరీరానికి కూడా నీ పై హక్కు ఉంది. (శరీరాన్ని శక్తికి మించి బాధపెట్టడం, దాని అవసరాలు తీర్చకపోవడం అన్యాయం. నీకా అనుమతి లేదు). అదే విధంగా నీ కళ్ళకూ నీ పై హక్కుంది. (నీవు వాటిని నిద్రించడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి అవకాశమివ్వు)

అదే విధంగా, నీ భార్య హక్కు కూడా నీ పై ఉంది. అలాగే నిన్ను కలుసుకోవడానికి వచ్చే నీ అతిధుల హక్కు కూడా నీ పై ఉంది. (వీరందరి హక్కులను ప్రక్కన పెట్టి దైవ ప్రార్ధనలు చేసే అధికారం, అనుమతి నీకు లేవు. బాగా విను.)

ఎవరైతే నాగా లేకుండా రోజాలు పాటిస్తాడో, వాడు అసలు రోజా పాటించి నట్టే కాదు. ప్రతీ నెలా మూడు రోజాలు పాటించడం, సదా రోజాలు పాటించడంతో సమానము. అందుకని నీవు ప్రతీ నెలా మూడు రోజులు మాత్రమే రోజాలు పాటించు. ప్రతీ నెలా ఒక ఖుర్ఆన్ యొక్క పారాయణం పూర్తి చేయి.(తహజ్జుద్‌లో)' అని అన్నారు.

అబ్దుల్లాహ్ బిన్ అమ్రమ్ రజియల్లాహు అన్హు గారు ఇలా అంటున్నారు. 'అప్పుడు నేను, 'ఇంతకంటే ఎక్కువ పాటించగల శక్తి నాలో ఉంది' అని విన్నవించుకున్నాను. (అంటే, ఇంతకంటే ఎక్కువ రోజాలు, నమాజులు పాటించే అనుమతిని ప్రసాదించండి).

దానికి, 'అయితే నువ్వు దావూద్ అలైహిస్సలామ్ గారి విధానాన్ని అనుసరించి. అదేమిటంటే , ఒక రోజు రోజా పాటిస్తే, ఒక రోజు వదిలేయి. (అంటే రోజు విడిచి రోజు). అలాగే తహజ్జుద్‌లో ఏడు రాత్రుల్లో ఒకసారి ఖుర్ఆన్ పూర్తి చేయి. ఇంతకంటే ఎక్కువ వద్దు అని సెలవిచ్చారు. (సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిమ్)

వివరణ: నెలకు ఒకసారి ఖుర్ఆన్ పూర్తి చేసే బదులు వారానికి ఒకసారి పూర్తి చేయడానికి అనుమతి ఇచ్చారు. అంతే కాదు, తిర్మిజిలోని ఒక ఉల్లేఖనం ప్రకారం, తరువాత 5 రోజుల్లో ఖుర్ఆన్ పూర్తి చేసుకోవడానికి కూడా అనుమతి ఇచ్చారు. కొంత మంది సహాబాలకైతే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మూడు రోజుల్లో ఖుర్ఆన్ పూర్తి చేసే అనుమతిని కూడా ఇచ్చారు.

మరొక హదీసు–హజ్రత్ ఖతాదా రజియల్లాహు అన్హు గారి చెప్పిన ప్రకారం, 'సోమవారం రోజా పాటించే విషయమై మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ప్రశ్నించినప్పుడు, ఆయన, 'నేను సోమవారం నాడే జన్మించాను. సోమవారం నుండే నా పై ఖుర్ఆన్ అవతరణ ప్రారంభమయినది' అని సెలవిచ్చారు.

మరొక హదీసు దేనినైతే అబూ హురైరా రజియల్లాహు అన్హు గారు నివేదించారో, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా సెలవిచ్చారు, 'మీరు రాత్రులలో నమాజులు మరియు ఆరాధనలు చేయడానికి జుమ్మా రాత్రినే ప్రత్యేకించుకించుకోకండి. ఇదే విధంగా రోజా పాటించే రోజే గనుక జుమా అయితే వేరే విషయం.' (సహీహ్ ముస్లిమ్)

<u>వివరణ:</u> శుక్రవారం నాటి రాత్రులు మరియు పగలు యొక్క ప్రత్యేకమైన శుభాల కారణంగా, మంచి చేయాలనుకునే వారు పగలు రోజా పాటించడం మరియు రాత్రులు జాగారం చేస్తూ , అధిక ప్రాధాన్యతను ఇస్తూ ఆరాధనలు చేయడం మొదలు పెట్టారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు అలా చేయడాన్ని ఫరజ్ అని గానీ, వాజిబ్ అని గానీ చెప్పలేదు. కానీ దీనికి వ్యతిరేకంగా ప్రజలు దీనికి ఫరజ్, వాజిబ్ స్థాయి కల్పించడాన్ని చూసి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు జుమా రోజు రోజా పాటించవద్దని ఆదేశించవారు. అంతే కాక ధార్మిక విద్వాంసులు కూడా అనేక కారణాలు మనకు వివరించారు. మొత్తానికి, జుమ్మా రోజు రోజా పాటించడం మరియు జుమ్మా రాత్రులలో జాగారం చేయడం, ఎల్లప్పుడూ పాటించే సాంప్రదాయంగా ఉండకూడదన్నది ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఉద్దేశ్యం.

నమూనా

<u>హక్కులు</u>

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బిన్ ఆస రజియల్లాహు అన్హు గారి నివేదిక ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు, రాత్రంతా మేలుకుంటూ ప్రార్థనలు చేసే వారిని ఉద్దేశిస్తూ ఇలా అన్నారు, 'నీ యొక్క శరీరానికి మరియు నీ కళ్ళకు కూడా హక్కు ఉంది.(ఆ హక్కుని నువ్వు తీర్చాల్సి ఉంది'.

వివరణ: అంటే, ఎక్కువ కష్టపడి రాత్రిళ్ళు జాగారం చేయడం వల్ల, నీ కళ్ళు కన్నీరు కారుస్తాయి.

ఇస్లామీ చరిత్ర – 1

అల్లాహ్ కలమును సృష్టించారు

అనంత లోకాల సృష్టికర్త అయిన అల్లాహ్, ఎప్పటికీ ఉన్నాడు మరియు ఎన్నటికీ వారు ఒక్కరే ఉంటారు. ఈ సృష్టిలోని ఉన్న ప్రతీ వస్తువును అల్లాహ్ సృష్టించి ఉన్నాడు. ఏదో ఒకరోజు అల్లాహ్ యొక్క ఆజ్ఞనుసారం ఈ సృష్టి అంతా నాశనం అయిపోతుంది.

అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఇలా చెప్పిఉన్నారు, 'అన్నీ ఒక రోజు అంతమైపోతాయి. మీ యొక్క ప్రభువు మాత్రమే మిగిలి ఉంటారు'.

(సూరహ్ రెహ్మాన్: 26,27)

హజ్రత్ ఉబాదాహ్ ఇబ్నె సామిత్ రజియల్లాహు అన్హు గారి నివేదిక ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఇలా సెలవిచ్చారు, 'ఈ లోకంలోని అన్నిటికంటే ముందుగా, అల్లాహ్, కలమును సృష్టించారు మరియు దానికి రాయమని ఆజ్ఞాపించారు'.

(అబూ దావూద్: 4700)

తరువాత ఆ కలము ఆ నాటి నుండి కయామత్ వరకు సంభవించబోయే అన్ని సంఘటనలను రాసింది. మరొక హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా సెలవిచ్చారు, 'అల్లాహ్ తఆలా, మానవుల తలరాతలను, ఈ భూమి మరియు ఆకాశాలు పుట్టే 50 వేల సంవత్సరాల క్రిందటే రాసి పెట్టాడు'. (ముస్లిమ్: 6748)

అప్పటి నుండి ప్రళయ దినం వరకు జరగబోయేవాటినన్నిటినీ, కలము, మనందరి ప్రభువైన అల్లాహ్ ఆజ్ఞను అనుసరించి ముందే రాసేసింది.

భూమి ఆకాశాల సృష్టి

అల్లాహ్, ఈ సమస్త సృష్టిని సృష్టించారు. ఈ సృష్టికి సాటిగా దేనిని ఉదాహరించలేము. అల్లాహ్ యొక్క గ్రంధమైన ఖుర్ఆన్‌లో అక్కడక్కడ వేటిని ఎలా సృష్టించారన్న విషయం ప్రస్తావించి ఉంది. మరికొన్న చోట్లైతే దేనిని ఎన్ని రోజులలో సృష్టించారన్న విషయాన్ని విపులంగా చెప్పబడి ఉంది. ఈ ఆయత్‌లన్నీ ఒక చోట ఉంచి చూస్తే మనకు అర్ధమయ్యేది ఏమిటంటే,

ముందు భూమికి సంబంధించిన రా మెటీరియల్ తయారు చేయబడింది.

దానిని ఆ స్థితిలోనే ఉంచి ఆకాశం యొక్క రా మెటీరీయల్‌ను పొగ రూపంలో తయారు చేయడం జరిగింది.

ఆ తరువాత భూమి యొక్క రా మెటీరియల్‌ను ప్రస్తుతమున్న రూపంలో విస్తరించడం జరిగింది. మరియు దానితో పాటుగానే భూమిపై ఉన్నటివంటి వాటి సృష్టి జరిగింది.

దీని తరువాత ఏడు ఆకాశాలను సృష్టించడం జరిగింది.

ఇలా భూమి, ఆకాశాలు మరియు వాటిలో ఉన్నటివంటివన్నీ ఆవిర్భవించాయి. ఈ తతంగం అంతా 6 రోజులలో పూర్తయింది.

అల్లాహ్ తఆలా, తానే ఖుర్ఆన్‌లో ఇలా ప్రభోదించారు, 'మేమే, ఈ భూమి ఆకాశాలను మరియు వాటిలో ఉన్నవాటినన్నింటినీ ఆరు రోజులలో సృష్టించాము, మరియు వాటిని సృష్టించడం వల్ల మాకు ఎటువంటి అలసట అనిపించలేదు'. (సూరహ్ ఖ్రాఫ్: 38)

దైవదూతలు దేవుని యొక్క దాసులే(సృష్టే)

దైవ దూతలు కూడా అల్లాహ్ యొక్క సృష్టే. వాళ్ళు వెలుగుతో సృష్టించబడ్డారు. వాళ్ళని మనము (మానవులము) చూడలేము. వాళ్ళు ఒక్క సెకను కూడా అల్లాహ్ యొక్క ఆజ్ఞను అతిక్రమించరు మరియు అతిక్రమించలేరు కూడా(వారికి ఆ శక్తే లేదు). అల్లాహ్, వారిని వివిధ రకముల పనుల మీద నియమించి ఉన్నారు. వారు ఎల్లపుడూ వారి వారికి ఇవ్వబడిన పనులను మాత్రమే చేస్తూ ఉంటారు. దైవదూతలు లెక్కకు మించి ఉన్నారు. వారి సరియైన గణన అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. ఆ దైవదూతలలో నలుగురు మాత్రం పేరు గలవారు మరియు అల్లాహ్ యొక్క సాన్నిహిత్యం కలిగి ఉన్నారు. వారు

1. హజ్రత్ జిబ్రయీలు అలైహిస్సలామ్–వీరు అల్లాహ్ యొక్క గ్రంధాలను మరియు అల్లాహ్ యొక్క ఆజ్ఞలను, ప్రవక్తల వరకు తీసుకు వస్తూ ఉండేవారు.

2. హజ్రత్ ఇస్రాఫీల్ అలైహిస్సలామ్–వీరు అల్లాహ్ యొక్క ఆజ్ఞను అనుసరించి ప్రళయ దినాన శంఖం పూరిస్తారు.

3. హజ్రత్ మీకాయీల్ అలైహిస్సలామ్–వీరు అల్లాహ్ యొక్క ఆజ్ఞను అనుసరించి భూమిపై వర్షం కురిసేలా చూస్తారు మరియు సృష్టిలోని జీవ రాసులకు (అల్లాహ్ రాసిన తలరాతను బట్టి) తిండిని వారి వద్దకు చేరుస్తారు.

4. హజ్రత్ ఇజ్రాయీల్ అలైహిస్సలామ్–వీరు అల్లాహ్ యొక్క ఆజ్ఞను అనుసరించి జీవరాశులలోని జీవాన్ని తీసే పని పై నియమించబడి ఉన్నారు.

ఇలాగే దైవ దూతలలోని చాలా మంది అల్లాహ్ యొక్క గొప్పతనాన్ని అలాపిస్తూ, జపిస్తూ ఉంటారు.

జిన్నాత్‌ల సృష్టి

దైవ గ్రంధమైన ఖుర్ఆన్ మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి హదీసులలో జిన్నుల గురించి చాలా చోట్ల ప్రస్తావన వచ్చింది.

మానవులకంటే ముందే జిన్నుల యొక్క సృష్టి జరిగింది. అల్లాహ్, వీరిని అగ్నితో తయారు చేసారు. చాలా కాలం వారు ఈ భుమి పై జీవనం సాగించారు. ఆ తరువాత కొంత కాలం తరువాత, ఈ భూమిపై వారు అల్లర్లు, రక్త పాతాన్ని సృష్టించారు. ఇలా చేయడం వల్ల,

అల్లాహ్, వారందరినీ సముద్రపు దీవులలోకి మరియు దూర దూరపు పర్వతాల పైకి, దైవ దూతల ద్వారా తరిమి వేయించారు.

ఇబ్లీస్ కూడా జిన్నాతుల జాతికి చెందిన వాడే. కానీ ఎక్కువగా ప్రార్థనలు చేయడం వలన అతడిని దైవ దూతల నాయకుడిగా నియమించబడ్డాడు. కానీ, ఎప్పుడైతే హజ్రత్ ఆదమ్ అలైహిస్సలామ్ గారికి సాష్టాంగ నమస్కారం చేయమని చెప్పడం జరిగిందో, అప్పుడు అతడు గొప్పలకు పోయి గర్వాన్ని ప్రదర్శించాడు మరియు సాష్టాంగ నమస్కారం చేయనని చెప్పాడు. అప్పుడు అల్లాహ్ అతడిని తన సాన్నిహిత్యం నుండి దూరం చేసి, అతడిని భూమి పైకి పంపించివేశారు. అలా, గర్వం వల్ల అతడు ఎల్ల కాలానికి నాశనమైపోయాడు.

ఆఖరి దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మానవుల మరియు జిన్నులను సరియైన దారి చూపించడానికై పంపబడ్డారు. హదీసులలో జిన్నులకు ఇస్లాం స్వీకరించడని ఆహ్వానించడం గురించి ప్రస్తావన కూడా వచ్చింది. అంతే కాక జిన్నులలోని ఒక జాతి ఇస్లాం స్వీకరించడం గురించి కూడా ఖుర్ఆన్‌లో పేర్కొని ఉన్నది.

ఇస్లామీ చరిత్ర – 3

హజ్రత్ ఆదమ్ అలైహిస్సలామ్ గారు భూలోకానికి వచ్చుట

హజ్రత్ ఆదమ్ ఆలైహిస్సలామ్ గారు స్వర్గంలో ఒంటరిగా పరాకుగా ఉండసాగారు. అల్లాహ్ తఆలా ఆదమ్ అలైహిస్సలామ్ గారి కోసం, అతడి ఎడమ వైపు ఉన్న పక్కటెముకతో హజ్రత్ హవ్వా అలైహిస్సలామ్ గారిని సృష్టించారు. ఆ తరువాత వారిని, స్వర్గం లోని ఒక చెట్టు కాయలు తప్ప మిగితా అన్ని కటాక్షాలను ఆస్వాదిస్తూ గడపమని ఆదేశించారు. అలా ప్రశాంతంగా, హాయిగా స్వర్గంలో ఉంటున్న ఆదమ్ మరియు హవ్వా అలైహిస్సలామ్ లను చూసి ఓర్వలేక, ఇబ్లీస్ (షైతాను) వారి మనసులో, 'ఆ చెట్టు యొక్క ఫలాన్ని తింటే కనుక ఎల్లప్పటికీ స్వర్గంలోనే ఉంటారు', అన్న దూరాలోచను ప్రేరేపించాడు. అలా షైతాను యొక్క వలలో చిక్కుకుని వారివురూ ఆ చెట్టు యొక్క ఫలాన్ని తినేసారు. అలా తప్పు చేసిన ఆదమ్ మరియు హవ్వా అలైహిస్సలామ్‌లను, స్వర్గపు దుస్తులను తీయించేసి భూమి పైకి పంపించి వేసారు. హజ్రత్ ఆదమ్ ఆలైహిస్సలామ్ గారు తాను చేసిన తప్పుకు చాలా సిగ్గు పడ్డారు మరియు పశ్చ్యాత్తాపం చెందారు. అలా చాలా కాలం అల్లాహ్ ముందు క్షమాపణలు కోరుతూ, ఏడుస్తూ గడిపారు. (ఎంతలా ఏడ్చారంటే ఒంటిలోని నీరంతా అయిపోయిన తరువాత కంటి నుండి కన్నీటి బదులుగా రక్తం పార సాగింది. కంటి నుండి నీరు, రక్తం అలా పారుతూ పారుతూ ఉండడం వలన ముఖం పై పాయలు ఏర్పడ్డాయి). కొన్నేళ్ళు ఇలా గడిపిన తరువాత, అల్లాహ్ వారి క్షమాపణను మన్నించారు. అలా హజ్రత్ ఆదమ్ అలైహిస్సలామ్ గారి నుండే మనిషి జాతి ప్రారంభమైనది.

హజ్ ఆదేశం

మౌలానా ముహమ్మద్ మంజూర్ నోమానీ

వలిల్లాహి అలన్ నాసి హిజ్జుల్ బైతి మనిస్ తతాఅ ఇలైహి సబీలా. వ మన్ కఫర ఫ ఇన్నల్లాహ గనియ్యున్ అనిల్ ఆలమీన్ (ఆలె ఇమ్రాన్: 100)

కాబా గృహానికి వెళ్ళగల స్థోమత కలవారు, అక్కడికెళ్ళి 'హజ్' చేయడం వారికి విధి. ఈ ఆదేశాన్ని నిరాకరించేవారు, అల్లాహ్‌కు ప్రపంచ ప్రజల అవసరం ఎంతమాత్రం లేదన్న విషయం తెలుసుకోవాలి.

ఇస్లాంలోని ఐదు మౌలిక సూత్రాలలో చివరిది మరియు పరిపూర్ణమైన ఆదేశం 'హజ్' అని ఇంతకు ముందే తెలుసుకున్నాము.

అసలు 'హజ్' అంటే ఏమిటి? ఒక నిర్ణీత కాలంలో, ఒక నిర్ణీత సమయంలో అల్లాహ్ యందు ప్రేమతో ఆయన సనిహ్నిధిలో హాజరు కావడమే హజ్ అని అంటారు. అల్లాహ్ యొక్క ప్రియమైన ప్రవక్త హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలామ్ గారు ఆచరించిన విధానాన్ని అనుకరించడం, ఆయన ఆచరణలతో మరియు విధానాలతో సంబంధాన్ని ఏర్పరుచుకుని విధేయత నిరూపించుకోవడం, శక్తి మేరకు మరియు స్థామత మేరకు వారి మనోస్థితిని, భావోద్రేకాలు, సాంప్రదాయాలతో మమేకావడమే హజ్.

అల్లాహ్-సర్వాధికారి, మహోన్నతుడు, మహిమాన్వితుడు, రాజులకే రాజు, ఇలలోక ప్రభువులకే ప్రభువు, సమస్త లోకాల సృష్టి కర్త, దయామయుడు, అనంత కరుణామయుడు, సర్వలోకాలను పాలించువాడు. వారికి భిన్నంగా మనము-దాసులము, బానిసలము, పాలితులం, అల్లాహ్ యొక్క సృష్టి.

అల్లాహ్ యొక్క సర్వాధికార గుణం కోరేదేమిటంటే, దాసులమైన మనము, అల్లాహ్ యొక్క సన్నిధిలో వినయ విధేలతో సంపూర్ణమైన బానిసత్వాన్ని, అణుకువను, దాసుల మధ్య ప్రేమ పూర్వక సంబంధం కలిగి ఉండడం, కారుణ్యత్వం, మనోవాంఛలను త్యజించడం, అనుమతి ఇవ్వబడిన మనోవాంఛలకు అడ్డుకట్ట వేయడం మొదలైన సుగుణాలను ప్రదర్శిస్తూ హాజరు కావాలి. ఈ సుగుణాలన్నీ ఇస్లామ్ యొక్క పునాదులైన నమాజ్, జకాత్, రోజా(ఉపవాసాలు) విడివిడిగా చూడవచ్చు.

కానీ హజ్ ఈ సుగుణాలన్నీ ఒకే చోట కలగలసిన ప్రతిరూపం. కుట్టిన బట్టల బదులుగా శవ వస్త్రాలను ధరించడం, తలపై కప్పుకోకపోవడం, తలవెంట్రుకలు మరియు గోళ్ళు కత్తిరించకపోవడం, తల దువ్వకపోవడం, సువాసనలు వాడకపోవడం, తలనూనె మొదలైన బాహ్య అలంకారణలు చేయకుండా 'లబ్బైక్, లబ్బైక్' అని అరుస్తూ అల్లాహ్ యొక్క ప్రదిక్షణలు

చేయడం, కాబా గృహానికి ఒకవైపుగా ఉన్న 'హజరె అస్వద్' ను ముద్దాడడం, కాబా గోడలను హత్తుకుని దీనంగా విలపించడం, సఫా మరియు మర్వా మధ్య పరుగులు తీయడం, తరువాత మక్కా నగరం వదిలి మినా, అరఫాత్, ముజ్‌దలిఫాలలో ప్రవేశించడం, షైతాను స్తంభాలపై రాళ్ళు విసరడం వంటివి చేయడమే హజ్. ఇవన్నీ ప్రేమాభిమానలలో మునిగి తేలిన వారు చేసే పనులు.

ఈ ప్రేమాభిమానల ఆచారానికి, సాంప్రదాయానికి ఆజ్యుడు హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాతు వస్సలామ్. ఈయనగారి ఈ ఆచరణలు అల్లాహ్‌కు ఎంతగా నచ్చాయంటే, అల్లాహ్ యొక్క ప్రత్యేక హాజిరీ అయిన హజ్‌లో వీటిని తప్పనిసరిగా ఆచారించాలని ఆదేశించారు. హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాతు వస్సలామ్ గారి ఆచరణల సమూహమే 'హజ్'.

'హజ్'ను విధిగా చేస్తూ (ఆదేశిస్తూ) హిజ్రీ తొమ్మిదవ శకంలో వెలువడింది. తరువాతి సంవత్సరం అంటే హిజ్రీ పదవ శకంలో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈ లోకాన్ని విడిచి వేళ్ళే మూడు నెలల ముందు, పెద్ద సంఖ్యలో తమ అనుచరులను వెంటబెట్టుకుని హజ్ ఆచరించారు.

ఈ హజ్‌లోనే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి పై ఈ వాఖ్యలు అవతరించాయి,

'అల్ యౌమ అక్మల్‌తు లకుమ్ దీనకుం, వ అత్‌మంతు అలైకుం నిత్‌మతీ, వ రజీతులకుముల్ ఇస్లామ దీన' (సూరహ్ మాయిదా: 3)

ఈ రోజు మీ కోసం మీ ధర్మాన్ని పరిపూర్ణం చేసాను. మీ పై నా అనుగ్రహాన్ని పూర్తి చేసాను మరియు మీ కొరకు ఇస్లాం ధర్మాన్ని సమ్మతించి ఆమోదించాను.

ఎటువంటి లోపాలు లేకుండా, ప్రదర్శనలకు తావియ్యకుండా, స్వచ్ఛముగా, చిత్తశుద్ధితో 'హజ్' ఆచరించే భాగ్యము ఎవరికైనా కలిగితే దానిని 'హజ్జె మబ్రూర్' అని అంటారు. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాతు వస్సలామ్ గారి ఆచరణలతో ఏ పాటి సామీప్యత కలిగి ఉన్నా సరే వారికి మహాదానుగ్రహం లభించినట్లే.

అల్లాహ్! మా అందరికి హజ్ ఆచరించే కటాక్షాన్ని ప్రసాదించండి. అంతే కాక మా అందరికీ 'హజ్జె మబ్రూర్' ప్రసాదించండి. ఇతరులకు ప్రదర్శించే పనుల నుండి మమ్మల్ని రక్షించండి. అన్ని ఆచరణలు మీకు ప్రదర్శించడానికే చేసేలా ఆశీర్వదించండి. మీ సాన్నిహిత్యం పొందేలా మమ్ములను దీవించండి. కరుణించండి. సులభతరం చేయండి. పవిత్రమైన ఈ ప్రదేశాల గొప్పతనాన్ని కాపాడే చర్యల ఆచరణను మా కొరకు సులభతరం చేయండి. వీటి ఔన్నత్యానికి, గౌరవానికి భంగం కలిగేటువంటి కార్యాల నుండి మమ్ములను రక్షించండి. ప్రతీ సంవత్సరము కాబా, మదీనా మరియు ఇతర ప్రముఖ ప్రదేశాలకు హాజిరీ ఇచ్చేందుకు పయనమవ్వడాన్ని మాకొరకు సులభతరం చేయండి. ఈ మా ప్రార్థలను సమ్మతించి

ఆమోదించండి. మా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి పై కోటానుకోట్ల కరుణా కటాక్షాలను కురిపించండి. (ఆమీన్)

ఏలాగైతే ఒక పూల గుత్తి రక రకాల పూలన్నీ ఒక చోట చేరి పరిమళిస్తుంటాయో అలాగే, ఈ పండగ సంధర్భంగా ఇస్లాం యొక్క ప్రపంచం, నలుపు తెలుపు, పేద గొప్ప, రాజు ప్రజ అన్న తేడాకు ముగింపు పలుకుతూ అందరినీ ఒక్క తాటి పై నిలబెడుతుంది. ఈ ప్రపంచంలోని జాతులన్నీ తమకు తెలిసిన విధంగా సంవత్సరంలోని కొన్ని రోజులను పండగగా జరుపుకుంటాయి. వీరి పండగలకు మరియు ఇస్లాం యొక్క పండుగలకు భూమికి ఆకాశానికి ఉన్నంత వ్యత్యాసం ఉంది. వీరి పండగలు ప్రాంతానికి ఒక రీతిగా ఉంటాయి. వీటికి భిన్నంగా, ఇస్లాం వివరించే పండుగలు తమకంటూ ఒక అర్థాన్ని కలిగి ఉన్నాయి. ఇస్లాం యొక్క పండుగలు ఒక్కడికి నచ్చినట్లుగా చేసేవి కానీ లేక మనస్సు లోని కోరికలను లేక ఆనందాన్ని వ్యక్తపరిచేవికావు. ఈ పండగలు,

1. తమ ప్రభువైన అల్లాహ్‌ను రాజీ పరచిన ఆనందంతో చేసుకునేవి.

2. తమకు ఈ అవకాశాన్ని ప్రసాదించినందుకు, ఆ ప్రభువునకు ధన్యవాదాలను తెలియచేసే ఒక పద్ధతి.

3. తమలో ఉన్న డాంబికం అన్న తొడుగును తీసివేసి, వినయ విధేతలతో కూడిన మానవత్వమనే తొడుగును వేసుకొనడమే.

4. తమ ప్రభువు సమక్షంలో నుదుటను ఉంచి తాను అల్పుడనేనన్న విషయాన్ని తెలియజేయడం.

5. మరియు తమ ప్రభువు ప్రసాదించిన కటాక్షలను గుర్తుచేసుకుంటూ వారిని కీర్తిస్తూ ఉండడం.

6. మరియు ఈ పండగల నాడు తమ ప్రభువు యొక్క గొప్పతనాన్ని, ఉన్నతమైన తత్వాన్ని అన్ని వైపుల నుండి మరియు నడిచే ప్రతీ దారి వెంబడా కీర్తిస్తూ ప్రార్థనలకు వెళతాము.

<u>అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ లా ఇలాహ ఇల్లల్లాహు అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ వలిల్లాహిల్ హమ్‌ద్</u>

కానీ, దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, ఇస్లాంను పాటిస్తున్నామని చెప్పుకునే మనము ఈ విషయాలను మర్చిపోయాము. ఇతరులలాగా ఈ పండగలను తమ మనోవాంఛలను మరియు కోరికలను తమకు నచ్చిన విధంగా చేసుకోవడం మొదలు పెట్టారు. మనందరి ప్రభువైన అల్లాహ్ యొక్క ప్రభోదనలను మరియు మన ఆఖరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఉపదేశాలను ప్రక్కన పెట్టి, ఇస్లాం వ్యతిరేకించే పద్ధతులలో పండుగలను జరుపుకోవడం మొదలు పెట్టారు. ఆ రోజు ఈద్ నమాజులో రెండు రకాతులు నమాజు తూతూ

మంత్రంగా చదివామని అనిపించి ఆ తరువాత ఇస్లాం యొక్క ఆదేశాలు పాటించవలసిన అవసరమే లేదన్నట్లుగా ప్రవర్తిస్తున్నాము. ఇస్లాం వ్యతిరేకించే పనులు, ఇష్టం లేని పనులు చేస్తూ గడుపుతూ ఉంటాము. ఈద్ నమాజు చదవగానే మనసులోని వాంఛలను, కళ్ళెంలేని గుర్రంలాగా పరుగుపెట్టిస్తాము. చూడడానికి మేము ముస్లిమ్‌లాగా కనిపిస్తున్నాము కానీ మాకు ఇస్లాం అంటే బొత్తిగా ప్రేమే లేదు అన్నట్లుగా ప్రవర్తిస్తూ ఉంటాము మరియు ఇదే విషయాన్ని ప్రపంచంలోని మిగితా వారికి తెలియ చేస్తూ ఉంటాము. ముస్లిమ్‌లను తరచి తేరి పారి చేస్తే, మేము ఇస్లాం వ్యతిరేకులను అనుసరిస్తూ ఉంటాము. మా జీవిన విధానం, ఆనందం, భాద, అలవాట్లు, స్వభావం అన్నీ ఇస్లాంకు పరిభాషగా అయితే కనిపించవు అన్నట్లుగా కనిపిస్తారు.

కొంచెం ఇస్లామీయ సమాజంలోని ఈద్ ఎలా జరుపుకుంటున్నారో ఇప్పుడు చూద్దాము!

1. ముస్లిముల మనసు నుండి అల్లాహ్ యొక్క భయభక్తులు పూర్తిగా నశించిపోయినట్లు ప్రవర్తిస్తారు.
2. ఒక వంశపారపర్యంగా వస్తున్న వేడుకలాగా ఈద్‌ను పాటిస్తున్నారు.
3. ఇక బట్టల విషయానికొస్తే, ఈద్ నమాజు కోసం ఏదో ఒక కుర్తా, పైజమా వేసుకుని వస్తారు. లేక పోతే ఎవరైనా బలవంతపెడితేనో మార్కెట్‌కు వెళ్ళి దొరికిన కుర్తా పైజామా కొని వేసుకుని ఈద్ నమాజు చదివామని అనిపిస్తారు.

ఓ ఆదమ్ ఆలైహిస్సలామ్ యొక్క పిల్లల్లారా! నమాజు ఆచరించడానికి అందంగా తయారవ్వు. అదే ఇతరులను కలవడానికి వెళ్ళేటప్పుడైతే మంచి బట్టలు వేసుకుని వెళ్తాము. ఆ బట్టలు మాత్రం కొనేటప్పుడు రోజులు తరబడి ఎన్నో షాపులు తిరుగుతాము. ఫలానా కలరు బాగాలేదు, ఇది బాగుంది అని పవిత్రమైన రమజాను మాసంలోని ఘడియలను వృధా చేస్తూ తిరుగుతాము.

4. ఈ రోజుల్లో అయితే ఒక అడుగు ముందుకు వేసి, పెద్దవారికి కానివ్వండి, చిన్న పిల్లలకు కానివ్వండి, బట్టలు కొనేటప్పుడు మంచి ఫ్యాషనబుల్‌గా ఉండాలని చూస్తుంటారు. అదీ సినిమా హీరో హీరోయిన్ల పేర్ల చెప్పి మరీ ఆదే రకం బట్టల కోసం అడుగుతుంటారు. ఈ బట్టల వల్ల పవిత్రమైన స్త్రీ యొక్క శీలాన్ని బజారుకు ఈడ్చుస్తున్నా మనము పట్టించుకోము. ఈ బట్టల వల్ల గౌరవం మర్యాదలు కలిగిన వారు సిగ్గుతో తల వంచుకోవలిసిందే. ఇదంతా బూటకపు పెద్దరికాన్ని ప్రదర్శించడానికి, ఇతరులుపై పై చేయి సాధించడానికి, సినిమా ఫ్యాషన్లను ఫాలో అవ్వడానికి చేస్తున్నాము.

ఈద్ రోజున మన ఆడవారు బురఖాను అటక పై పెట్టేస్తారు. రంగు రంగుల బట్టలు వేసుకుని, రకరకాల సెంటులు అద్దుకుని రోడ్లపై తిరుగుతుంటారు. అలా, రోడ్లపై కామ వాంఛలతో కూర్చుని ఉన్న దాహం తీరని కళ్ళకు దాహం తీరుస్తూ ఉంటారు. ఇది ఎంతవరకూ సమంజసమో మనము ఒకసారి ఆలోచించాలి.? కొన్ని చోట్లైతే ఈ పవిత్రమైన ఈద్ రోజున

పాటల సందడి కూడా ఏర్పాటు చేస్తారు. ఇంక డబ్బున్నవారు తమ తమ ఇళ్ళనే ఒక మ్యూసిక్ థియేటర్లుగా మారుస్తారు మరియు అన్ని రకాల విందులు ఏర్పాటుచేస్తారు. పేదవారు మరియు మధ్యతరగతి వారు సినిమా థియేటర్ల వైపు పరుగులు తీస్తారు మరియు కొత్త కొత్త సినిమాలను చూడటానికి ఎగబడతారు-అదేదో ఈద్ బహుమానం లాగా! ఇంక యువతీ యువకుల గురించి ఎంత చెప్పినా తక్కువే. అల్లాహ్ మనను మరియు మన ఇంటిల్లి పాదిని రక్షించుగాక. (ఆమీన్)

ముస్లిమ్‌లు కూడా ఈద్‌ను ఇతరులలాగే ఒక సెలవు రోజు-దానిలో వీలైనంతగా జల్సాలు చేయాల్సిన రోజులా భావిస్తున్నారు. ఇతరులలాగా చెడును ఒక మంచిలా చేసుకుంటూపోతున్నారు. దీనివల్ల మన ఈద్ కూడా ఆటలతో పాటలతో, ఎందుకూ పనికిరాని తమాషాలతో, మరియు రకరకాల తప్పుల కుప్పగా తయారయ్యింది. గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయం ఏమిటంటే, మనము జీవితంలో చేయవలసిన ప్రతీ పనికీ ఒక అర్థం అంటూ ఉండాలి. ఆ పనుల వెనుక అల్లాహ్‌ను రాజీ పరచాలన్న తపన మరియు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి అనుకరణ దాగి ఉండాలి. దాగి ఉండడమే కాదు అది స్పష్టంగా కూడా ఉండాలి. అల్లాహ్ యొక్క రాజీ లేకుండా మనము జరుపుకుంటున్న ఈద్, అసలు ఈదేనా? దాసుడు అంటే ఎలా ఉండాలి? దాసత్వం అంటే ఏమిటి?

స్వయంగా మన ప్రభువైన అల్లాహ్‌నే ఇలా ఉపదేశించారు, **'ఇన్న సలాతీ వ నుసుకీ వ మహ్‌యాయ వ మమాతీ లిల్లాహి రబ్బుల్ ఆలమీన్, లా షరీక లహూ వ బిజాలిక ఉమిర్‌తు వ అన అవ్వలుల్ ముస్‌లిమీన్'** అంటే, ఓ ప్రవక్తా! మీరు చెప్పండి. నా ప్రార్థనా, నేను ఆచరించేవి (ఖుర్బానీ, హజ్‌లో చేసే కార్యాలు), నా జీవితం, నా మరణం అన్నీ సర్వలోక పాలకుడి కోసమే అని, ఎవరికైతే సరిసమానుడు లేడో మరియు వారే నన్ను ఆదేశించారు అని. మరియు నేను మొట్ట మొదటి విశ్వాసుడను అని.

మనము అల్లాహ్ మరియు మన ప్రవక్తల పై విశ్వాసముంచాము. అల్లాహ్ తఆలా ప్రభువు అని కూడా విశ్వసిస్తాము మరియు ఆఖరి ప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు అల్లాహ్ పంపిన ప్రవక్త అని కూడా విశ్వసిస్తాము. వారి సెలవిచ్చిన వాటిని కూడా వాస్తావాలేనని నమ్ముతాము. వారిని మనఃస్సాక్షిగా ఆరాధిస్తాము కూడా. కానీ ఇది ఇలా ఉంచుతూనే-మన అలవాట్లు, కట్టుబాట్లు, జీవన విధానం, చేసే పనుల యొక్క పద్ధతులు అన్నీ ఇతరులను కాపీ చేస్తున్నాము. ఇతరుల ఆనందం కోసం, వీరి రజాను గాలికి వదిలి వేస్తున్నారు. ఇది మునాఫికత్ కాదా!!

మన పద్ధతులు మార్చుకోవలసిన సమయం ఆసన్నమయ్యింది. సుఖం, దుఃఖం, కష్ట సమయాలలో అల్లాహ్ యొక్క ఆదేశాలకనుగుణంగా మరియు అలాగే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఉపదేశాలకు అనుగుణంగా అమలు చేయాలి. అప్పుడే మన జీవితానికి

ఒక పరమార్ధం అన్నది ఏర్పడుతుంది. అలా కానిచో మన జీవితం వ్యర్ధమే మరియు అల్లాహ్ వద్ద అసలైన ముస్లిము అనపించుకోము.

ఇస్లాం పరిభాషలో పండుగలను ఎలా జరపుకోవాలో ఇప్పుడు చూద్దాము. ఇస్లాం మనకు సంవత్సరంలో రెండు రోజులను పర్వదినాలుగా నిర్వచించాయి. అని ఈదుల్ ఫతర్ మరియు ఈదుల్ జుహా. ఇవి రెండో ముస్లిమ్‌ల పండుగ దినాలు. ఇవ కాక మరే ఇతర పండుగకూ ఎటువంటి ఆద్యాత్మిక ప్రాముఖ్యం లేదు, మరియు చరిత్రలో ఎటువంటి ఆధారములు లేవు.

ఈదుల్ ఫితర్ పవిత్ర రమజాను మాసం ముగిసిన తరువాత వచ్చే షవ్వాల్ మాసం మొదట తేదీన జరుపుకుంటాము. రమజాను మాసంలో చేసిన ప్రార్ధనలు, లభించిన పుణ్యాలు మరియు ముఖ్యంగా చేసిన మంచి పనుల వల్ల కలిగిన అల్లాహ్ యొక్క సాన్నిహిత్యంతో కలిగిన ఆనందాన్ని వ్యక్త పరుస్తూ ఈదుల్ ఫితర్ జరుపుకుంటాము.

హజ్రత్ అబూ సయీద్ రజియల్లాహు అన్హు గారి నివేదిక ప్రకారం, 'దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈదుల్ ఫితర్ మరియు ఈదుల్ జుహా రోజున ఈద్‌గాహ్‌కు వెళ్ళి, ముందుగా నమాజు చేయించేవారు. నమాజు తరువాత, ఉపదేశించడానికి ప్రజలవైపు తిరిగి నిలబడేవారు. ప్రజలు తమ తమ స్థానలలో వేచి కూర్చుని ఉండేవారు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు వారికి హితోపదేశాలు చేసేవారు. హితోదేశం చేసిన తరువాత ఈద్‌గాహ్ నుండి వెనుదిరిగి వచ్చేవారు'.

<u>ఈద్ నమాజుల్లో అజాన్ మరియు ఇకామత్‌లు ఉండవు</u>

హజ్రత్ జాబిర్ బిన్ సుమారా రజియల్లాహు అన్హు ఇలా నివేదించారు, 'నేను, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వెనుక ఈద్ నమాజులు ఒకటి, రెండు సార్లు కాదు, చాలా సార్లే చదివాను. అయితే అజాన్, ఇకామత్‌లు లేకుండానే'. (ముస్లిం)

<u>ఈద్ నమాజుకు ముందు కానీ తరువాత గానీ నఫిల్ నమాజులు లేవు</u>

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు గారు ఇలా నివేదించారు, 'దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈదుల్ ఫిత్ర్ రోజున రెండు రకాతుల నమాజు చదివారు. దానికి ముందుగానీ, తరువాత గానీ ఎలాంటి నఫిల& నమాజు చేయలేదు. (ముస్లిం, బుఖారీ)

<u>ఈద్ రోజుల్లో ఆహారం ఎప్పుడు తీసుకోవాలి?</u>

హజ్రత్ బురైద రజియల్లాహు అన్హు గారు ఇలా నివేదించారు, 'సాధారణంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈదుల్ ఫిత్ర్ నమాజుకు వెళ్ళేటప్పుడు ఏమైనా తిని వెళ్ళేవారు,,,'. (జామె తిర్మజీ)

<u>ఈద్ రోజుల్లో రాకపోకల్కో దారులు మార్చడం</u>

హజ్రత్ జాబిర్ రజియల్లాహు అన్హు గారు ఇలా తెలియజేసారు, 'ఈద్ రోజున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు దారి మార్చేవారు'. Contd on Pg.No.24

మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి

జీవిత చరిత్ర

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

మొదటి సందేశం (వహీ)

ఒకానొక శుభోదయం, సోమవారం, 17 వ తారీఖు, రంజాను నెలలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు గుహలో ఏకాంతవాసం చేస్తున్నప్పుడు ఒక తెల్ల బట్టలు వేసుకున్న దైవదూత చేతిలో ఒక పట్టు బట్టతో గుహలోనికి వచ్చాడు.

దైవ దూత అయిన హజ్రత్ జిబ్రాయీల్ అలైహిస్సలామ్ గారు తన చేతిలో ఉన్న పట్టు బట్టను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి చూపించి 'దీనిని చదువు' అని అన్నారు.

దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు 'చూసి చదవడం రాదు. ఎలా చదవను?' అని అన్నారు.

ఆ తరువాత దైవ దూత జిబ్రాయీల్ అలైహిస్సలామ్ గారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని గుండెకు హత్తుకున్నారు. ఇలా మూడు సార్లు చేసిన తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు 'ఏమి చదవను?' అని అన్నారు.

అప్పుడు హజ్రత్ జిబ్రాయీల్ అలైహిస్సలామ్ గారు సూరహ్ ఇక్ర యొక్క మొదటి పంక్తులను చదివి వినిపించారు. అలా చదువుతుంటే, అల్లాహ్ యొక్క వాక్కులు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి మనసులో నాటుకు పోయాయి. అలా చదివి వినిపించిన తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తానంతట తాను గానే ఆ సూరహ్ యొక్క పంక్తులను పఠించ సాగారు.

ఆ తరువాత హజ్రత్ జిబ్రాయీల్ అలైహిస్సలామ్ గారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి వజూ చేసే విధానము మరియు నమాజు చదివే విధానము నేర్పించారు. (వజూ అంటే ఏదేని ప్రార్థనల ముందు ఒంటిని శుభ్రం చేసుకునే పద్ధతి మరియు నమాజు అంటే అల్లాహ్‌ను ప్రార్థించే విధానము).

ఆ తరువాత, 'మీరు అల్లాహ్ యొక్క ప్రవక్త మరియు నేను జిబ్రాయీల్‌ను' అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారితో అన్నారు. ఈ సంఘటన జరిగే నాటికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వయసు 40 సంవత్సరాలు.

బాధ్యత

ప్రవక్తతత్వం యొక్క బాధ్యతను గుర్తించిన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు, ఒకరకమైన ఆందోళనకు గురైనారు. దాంతో కలత చెంది ఇంటికి వచ్చి, తన భార్య అయిన హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారితో, 'నన్ను దుప్పటితో కప్పు, నన్ను దుప్పటితో కప్పు' అని అన్నారు.

దానికి హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారు, 'ఏమైంది' అని అడిగారు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు జరిగినదంతా పూస గుచ్చినట్లు చెప్పారు. ఇంకా, 'నేను ఆందోళన వల్ల చనిపోతానేమోనని భయంగా ఉంది' అని అన్నారు.

హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని సమాధానపరుస్తూ ఇలా అన్నారు, '**మీకు శుభమే కలుగుతుంది. భయపడకండి. ఆ ప్రభువైన అల్లాహ్ ఎన్నటికీ మిమ్ములను అప్రతిష్ట పాలు చేయరు. మీరు ఇతరులతో బంధాలు తెంచరు. పైగా కలుపుతారు. ఇతరులతో కలిసి మెలిసి ఉంటారు. ఎప్పుడూ నిజమే మాట్లాడుతారు. అబద్ధమాడరు. ఇతరుల కష్టాలను మీ కష్టాలుగా భావించి వాటిని దూరం చేస్తారు. అనాధులను చేరతీస్తారు. ఎవరూ లేని వారికి, మీరున్నారని భరోసా ఇస్తారు. వితంతువులకు సాయ పడతారు. అతిధులకు సరియైన ఆతిధ్యం ఇస్తారు. అల్లాహ్ మిమ్ములను దుర్వినియోగం చేయరు**'.

(ఇక్కడ అందరికీ ఒక సందేహం రావచ్చు. హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారికి ఇంతగా భరోసా ఉన్నపుడు, అల్లాహ్ యొక్క ప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి ఎందుకు లేదు?

అసలు విషయం ఏమిటంటే, హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారి ముందు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఉన్నతమైన వ్యక్తిత్వం మరియు ప్రవక్త గారితో అల్లాహ్ చేయించుకోబోయే కార్యాలు దృష్టిలో ఉంచుకుని హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారు భరోసా ఇచ్చారు.)

వర్క బిన్ నౌఫిల్ యొక్క సాక్ష్యం

హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ఓదార్చారు మరియు సమాధానపరిచారు గానీ, ఆవిడగారు కూడా లోలోపల భయపడసాగారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని ఆవిడగారు తన అన్నయ్య, బాబాయి గారి అబ్బాయి అయిన వర్క బిన్ నౌఫిల్ వద్దకు తీసుకువెళ్ళారు.

వర్క బిన్ నౌఫిల్ గారు మొదట విగ్రహారాధనను చేసేవారు. కానీ అది తప్పు, సరికాదు అని తెలుసుకున్నాక, ఆనాటి అల్లాహ్ సమ్మతించిన మతము అంటే హజ్రత్ ఈసా అలైహిస్సలాము

గారు తెచ్చిన మతమైన క్రీస్తు మతాన్ని పాటించసాగారు మరియు ఆ మతమును అవపోసనం చేసి ఉన్నారు.

ఇక్కడ ఒక విషయం తెలుసుకోవలసినది ఏమనగా, అల్లాహ్ యొక్క ఆఖరి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కంటే అయిదు వందల డెభై ఏళ్ళ క్రితం హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారికి ప్రవక్త తత్వం ప్రసాదించి, మానవులను ఒకే ఒక్క అల్లాహ్ వైపు ఆహ్వానించడానికి పంపి ఉన్నారు.

హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్హా గారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని వర్కా బిన్ నౌఫిల్ వద్దకు తీసుకువచ్చేనాటికి వారు చాలా ముసలి వారై ఉన్నారు. ప్రవక్త ద్వారా జరిగినదంతా తెలుసుకున్నారు. ఆ తరువాత ఇలా అన్నారు, 'మీ వద్దకు వచ్చింది దైవ దూత. ఆ దైవ దూత ప్రవక్తల వద్దకే వస్తాడు. అల్లాహ్ మిమ్మల్ని ప్రవక్తగా ఎంచుకున్నారు. తద్వారా సూక్తులను మీ ద్వారా మానవాళికి తెలియజేయడానికి ఎంచుకున్నారు.

ఎప్పుడైతే మక్కావారు మిమ్ముల్ని ఊరి నుండి వెలివేస్తారో, నేను కనుక బ్రతికి ఉంటే, మీకు తప్పకుండా సహాయపడతాను' అని అన్నారు.

అది విన్న ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు, 'నన్ను! నా వారు వెలి వేస్తారా,' అని ఆశ్చర్యంగా అడిగారు.

అవును. ఎప్పుడైతే ప్రవక్తలు సృష్టిని పూజించడం మాని, ఆ సృష్టికర్తను పూజించమని ఉపదేశిస్తారో, అప్పుడు తమ వారే తనకు శత్రువులుగా మారిపోతారు' అని వివరించారు.

Contd from Pg.No.21

వివరణ: అంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈద్‌గాహ్‌కు ఏ దారిలోనైతే వెళ్ళారో, తిరిగి వచ్చేటప్పుడు ఆ దారిలో వచ్చేవారు కాదు. వేరొక దారిలో వచ్చేవారు.

ఈదుల్ ఫితర్ రోజున పదమూడు కార్యాలు మస్నూన్ చేసి ఉన్నాయి

1. ఇస్లాంలో అనుమతించినంతగా మనము సింగారించుకోవాలి (అందంగా, శుభ్రంగా)
2. తలంట స్నానం చేయాలి (గుసుల్). 3.మిస్వాక్ చేయాలి. (మిస్వాక్‌తో పళ్ళు శుభ్రంగా కడగాలి). 4. ఉన్న వాటిలో మంచి బట్టలు వేసుకోవాలి. 5. సుగంధ ద్రవ్యాలను అద్దుకోవాలి. (ఇత్తర్ రాసుకోవాలి). 6. సూర్యోదయం కంటే ముందుగా త్వరగా లేవాలి. 7.ఈద్‌గాహ్‌కు ముందుగా, తొందరగా వెళ్ళాలి. 8. ఈద్‌గాహ్‌కు వెళ్ళే ముందు ఏదీ తినకుండా వెళ్ళాలి. నమాజు తర్వాత ఖుర్బానీ చేసి, దానితో ఆరగించాలి 9. ఈద్ గాహ్‌కు వెళ్ళే ముందే సదకా ఫిత్‌ర్ ఇవ్వాలి. 10. ఈద్ నమాజు ఈద్‌గాహ్‌లో చదవాలి. 11. నడిచి వెళ్ళాలి. 12. ఎదారిలోనైతే ఈద్‌గాహ్‌కు వెళ్ళామో, అది కాక వేరొకదారిలో తిరిగి రావాలి. 13. దారిలో వస్తూ వెళుతూ 'అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్ లా ఇలాహ ఇల్లల్లాహు అలాహు అక్బర్ అల్లాహు అక్బర్ వలిల్లాహిల్ హమ్‌ద్' అని నెమ్మదిగా చదువుతూ ఉండాలి.

అకాయిదె ఇస్లాం

ఖుర్‌ఆన్ మరియు హదీసు వెలుగులో

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

సహాబా ఎ ఇక్‌రామ్ రజియల్లాహు గురించి మన అకీదా ఏమిటంటే,

1. వారందరూ మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని తమ సొంత ప్రాణాల కంటే ఎక్కువగా ప్రేమించేవారు మరియు నమ్మిన బంటులు (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు బతికుండగా మరియు వారి తరువాత కూడా)

2. వారు అన్ని పరిస్థితులలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తీసుకువచ్చిన నిబంధనల పై అమలు చేసారు మరియు వారికి తోడ్పాటు అందించారు.

3. వీరు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారని మనఃసాక్షిగా ప్రేమించారు. వారి ప్రేమాభిమానలలో ఇసుమంతైనా కలమషం లేదు.

4. అల్లాహ్ మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు సహాబా రపజియల్లాహు అన్హుమ్

5. సహాబా రజియల్లాహు అన్హు పై ప్రేమను ఇస్లామ్ యొక్క పునాదిగా భావిస్తాము మరియు వారిపై ద్వేషాన్ని కలిగియుండుటను నిఫాక్‌గా భావిస్తాము.

6. వీరందరూ కలిసి తీసుకున్న నిర్ణయాన్ని ఏకీభవిస్తాము. మరియు వీరి మధ్య ఉన్న భేదాలను అల్లాహ్‌నకే వదిలి వేస్తాము. (అంటే వీరు కరెక్టు, వారు తప్పు అని నిర్ణయించము) ఎందుకంటే వీరి మధ్య భేదాలు ఉన్నా, వీరితో అల్లాహ్ సంతుష్టుడై ఉన్నాడు.

7. వీరిలో గొప్పవారు అష్‌రహ్ ముబష్షిరహ్, అష్‌రహ్ ముబష్షిరహ్ లో గొప్ప ఖులఫా ఎ రాషిదీన్, ఖులఫా ఎ రాషిదీన్‌లలో అందరికంటే ఉన్నతమైన వారు హజ్రత్ అబూ బకర్ సిద్ధీక్ రజియల్లాహు తఆలా అన్హు హై, తరువాత హజ్రత్ ఉమర్ ఫారూక్ రజియల్లాహు తఆలా అన్హు, తరువాత హజ్రత్ ఉస్మాన్ గనీ రజియల్లాహు తఆలా అన్హు, తరువాతి స్థానం హజ్రత్ అలీ ఎ ముర్తజా గారిది.

8. వీరిలో ఎవరిపైనయినా 'వీరు తప్పు' అని ముద్ర వేయడం గానీ వారిని కించపరచడం గానీ చేయడం చాలా పెద్ద నేరం. ముఖ్యంగా హజ్రత్ అబూ బకర్ రజియల్లాహు తఆలా అన్హు మరియు హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్హు గార్లపై నిందలు మోపడం అవిశ్వాసానికి దారి తీస్తుంది.

9. ఎహెలె బైత్ రజియల్లాహు తఆలా అన్హుమ్ అంటే రసులుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కుటుంబం పై ప్రేమానురాగాలు కలిగి ఉండడం అతి ముఖ్యం.

ఔలియా, ఫుకహా, ముహద్దిసీన్ మరియు సలఫ్ ఎ సాలిహీన్ ల గురించి మన అకీదా ఏమిటంటే,

1. వారందరూ పుణ్యాత్ములు మరియు ఇస్లాంను సరియైన రీతిలో పాటించినవారు.
2. వారు అనుసరించిన వాటి పై పూర్తి నమ్మకం కలిగి ఉన్నాము.
3. వారి పరిశోధనలను మరియు నిర్ధారణలను, వారు అనుసరించిన నియమ నిబంధనల పరంగా, అంగీకరిస్తాము.
4. వారి ఆచరణలలో ఏదైనా విషయం ఇస్లాంనకు వ్యతిరేకంగా కనిపిస్తే, వారి జీవితం మొత్తం ఇస్లాం ప్రకారం ఉండడాన్ని దృష్టిలో ఉంచుకుని, ఇస్లాం ప్రకారం మంచి వివరణ ఇస్తాము. అలా అని ఆ విషయం ఇస్లాంలో లేకపోతే ఆ విషయంలో వారిని 'మినాహింపుగా' భావిస్తాము.
5. వీరిని తప్పుబట్టడం మరియు ఎగతాళి చేయడం నీచమైన తప్పుడు చర్యగా భావిస్తాము.
6. వీరి చేతులు మీదగా సంభవించిన అద్భుతాలను ఇస్లాం యొక్క హద్దులలో సరియైనవిగా భావిస్తాము.
7. వీరి హెూదా ప్రవక్తలు మరియు సహాబాల కంటే తక్కువే అని భావిస్తాము, ఎంత పెద్ద స్థానం సంపాదించినా కూడా.
8. వీరి వల్ల తప్పులు జరగవచ్చు. ఎందుకంటే వీరు దోషరహితులు కాదు.
9. వీరి గురించి ఎప్పుడూ మంచిగానే చెప్పుకుంటాము. (అంటే వీరిలోని సుగుణాల గురించే చర్చిస్తాము).
10. ఎవరైనా సరే, ఎంత పెద్ద స్థానం సంపాదించిన వలీ అయినా సరే, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని అనుసరించకుండా వలీ అవడం అసాధ్యం.
11. ఏ వలీ కూడా ఇస్లాం యొక్క హద్దుల మీతిమీరలేరు. అందరూ హద్దులలోనే ఉండటం తప్పని సరి.

Contd from Pg.No.31

ఉలమా నెఁ ఉస్ కీ బడీ మస్లిహతేఁ బయాన్ కీ హైఁ. మసలన్ ఉస్ సె కమ్‌జోరోఁ పర్ షఫక్కత్, కౌమ్ కొ జోడ్‌నె కీ సలాహియత్, నాదానోఁ కీ నా కదరీ పర్ తహమ్ముల్, రాహె ఖుదా కీ ముష్కిలాత్ పర్ సబర్ వగైరా బె షుమార్ సిఫ్ పైదా హెూతీ హైఁ. కహా జాతా హై కె ఊంటోఁ ఔర్ ఘోడోఁ కీ సోహబత్ సె కల్బ్ మెఁ సఖ్తీ ఔర్ బక్రియోఁ కీ ఖిద్ మత్ సె రక్‌త్ వ నర్మీ పైదా హెూతీ హైఁ.

అకాయిదె ఇస్లాం

కితాబ్ వ సున్నత్ కీ రోషినీ మెం

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

సహాబా ఎ ఇక్రామ్ రజియల్లాహు అన్హుమ్ కె బారె మెం హమారా అకీదా హై కె,

1. వొ సబ్ కె సబ్ నబీ కరీమ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కె సచ్చె జానిసార్ వ ఫర్మాబర్దార్ థె, ఆప్ కీ జిందగీ మెం భీ అవుర్ ఆప్ కె పర్దా ఫర్మానే కె బాద్ భీ.

2. ఉన్హోం నె హర్ తరహ్ ఆప్ కీ అవుర్ ఆప్ కె దీన్ కీ నుస్రత్ వ ఇతాఅత్ కీ.

3. ఇన్ లోగోం కొ ఆప్ కీ జాత్ సె గైర్ మామూలీ అకీదత్ వ ముహబ్బత్ థీ.

4. ఉన్ సె అల్లాహ్ తఆలా అవుర్ ఉస్ కె రసూల్ హమేషా కేలియె రాజీ హెూ గయె.

5. హమ్ ఇన్ కీ ముహబ్బత్ కొ ఈమాన్ కా జుజ్ సమఝ్తే హైం అవుర్ ఇన్ సె దుష్మనీ కొ నిఫాక్ కీ అలామత్ జాన్తే హైం.

6. ఇన్ కె ఇత్తెఫాకె రాయ్ కొ కుబూల్ కర్తే హైం అవుర్ ఇన్ కె ఆపసీ ఇక్తిలాఫ్ కొ అల్లాహ్ తఆలా కె హవాలే కర్తే హైం, ఇస్లియె కె ఇన్ ఇఖ్తిలాఫాత్ కె ఇల్మ్ కె బావజూద్ అల్లాహ్ తఆలా ఇన్ సె రాజీ హెూ చుకా హై.

7. ఇన్ మెం సబ్ సె అఫ్జల్ అష్రహ్ ముబష్షిరహ్ హైం, అష్రహ్ ముబష్షిరహ్ మెం సబ్ సె అఫ్జల్ ఖులఫా ఎ రాషిదీన్ హైం, ఖులఫా ఎ రాషిదీన్ మెం సబ్ సె అఫ్జల్ హజ్రత్ అబూ బకర్ సిద్దీక్ రజియల్లాహు తఆలా అన్హు హైం, ఫిర్ హజ్రత్ ఉమర్ ఫారూక్ ~~రజియల్లాహు తఆలా అన్హు హైం, ఫిర్ హజ్రత్ ఉస్మాన్ గనీ రజియల్లాహు తఆలా అన్హు~~ హైం, ఫిర్ హజ్రత్ అలీ ఎ ముర్తజా హైం.

8. ఇన్ మెం సె కిసీ పర్ భీ ఐబ్ లగానా ఇన్ కీ బురాయీ కర్నా బడే గునాహ్ కీ బాత్ హై, ఖాస్ తౌర్ సె హజ్రత్ అబూ బకర్ రజియల్లాహు తఆలా అన్హు అవుర్ హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్హు కీ షాన్ మెం గుస్తాఖీ కుఫ్ర్ కా సబబ్ హై.

9. ఎహెలె బైత్ రజియల్లాహు తఆలా అన్హుమ్ యానీ రసులుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కె అజ్వాజ్ వ ఔలాద్ ఔర్ దీగర్ రిష్తెదారోం కా ఎహెతెరామ్ అవుర్ ఉన్ సె

ముహబ్బత్ ఔర్ భీ జ్యాదా జరూరీ హై.

ఔలియా, ఫుకహా, ముహద్దిసీన్ అవుర్ సల్ఫ్ ఎ సాలిహీన్ కె బారె మెం హమారా అకీదా హై క్,

1. వొ సబ్ నేక్ లోగ్ ఆవుర్ దీన్ కె ముఖ్లిస్ కార్ గుజార్ థె.
2. హమ్ ఇన్ కె దీన్ అవుర్ దియానత్ పర్ ఏతెమాద్ కర్తె హైం.
3. ఇన్ కీ తెహకీకాత్ ఆవుర్ ఇజ్తెహాదాత్ కొ ఉసూల్ కీ రోషినీ మేం కుబూల్ కర్తే హైం.
4. ఉన్ కె ఇల్మ్ యా అమల్ మెం కోయీ ఖిలాఫె షరహ్ బాత్ నజర్ ఆయె తొ ఉన్ కె అక్సర్ హాలాత్ అచ్ఛె హెూనే కీ వజహ్ సె ఇస్ బాత్ కీ బెహెతర్ తావీల్ కర్తే హైం యా ఫిర్ ఉస్ మెం ఇన్హేం మాజూర్ సమఝ్తే హైం.
5. ఇన్ కీ బురాయీ ఆవుర్ ఇన్ కీ షాన్ మె గుస్తాఖీ కో మాయూబ్ జాన్తే హైం.
6. ఇన్ కీ కరామాత్ కొ హుదూదె షరహ్ మెం హక్ మాన్తే హైం.
7. ఇన్ కా మర్తబా అంబియా ఆవుర్ సహాబా కె మర్తబా సె కమ్ హై, ఖాహ్ కిత్నె హీ బడె దర్జె కొ పహూంచ్ జాయె.
8. ఇన్ సె గలతీ ఆవుర్ ఖతా కా సుదూర్ హెూ సక్తా హై క్యూం కె వొ మాసూమ్ నహీం హైం.
9. హమ్ ఇన్ కా జికర్ బెహెతరీ ఆవుర్ ఖైర్ కె సాథ్ కర్తె హైం.
10. కోయీ వలీ, నబీ కీ ఇత్తెబా కె బగైర్ వలీ నహీం హెూ సక్తా.
11. కోయీ వలి షరియత్ కె ఎహ్కామ్ కీ పాబందీ సె ఆజాద్ నహీం హెూతా.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మనకు నేర్పిన **ప్రార్ధనలు**

అల్లాహ్ యొక్క కరుణను పొందడానికి ప్రార్ధన

అల్లాహ్ యొక్క కరుణ కోసం ఈ విధంగా ప్రార్ధించండి, 'రొబ్బిగ్ ఫిర్లీ వర్హమ్ నీ వ అంత ఖైరుర్ రాహిమీన్'.

(ఓ నా ప్రభువా! నన్ను క్షమించండి, మరియు నా పై మీ కరుణను కురిపించండి. ఎందుకంటే, మీరే అనంత కరుణామయుడవు)

సూరతుల్ మోమిన్: 118

జికిరె హబీబ్

(సల్లల్లాహు అలైహి వసల్లమ్)

సర్వరె ఆలమ్ సయ్యిదినా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కా ముఖ్తసర్ ఔర్ ఆసాన్ తజ్‌కిరహ్

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

హజ్రత్ ఆమినా కా విసాల్

జబ్ ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కీ ఉమర్ ముబారక్ ఛె(6) సాల్ కీ హువీ తొ హజ్రత్ ఆమినా ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కొ లేకర్ ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కీ ననియాల్ మదీనా గయీ, జొ ఉస్ వక్త్ యస్‌రిబ్ కెహెలాతా థా. కుఛ్ దిన్ అప్నె మైకె మెం కియామ్ కర్కె జబ్ వాపస్ హెూ రహీ థీ తొ మదీనా ఔర్ మక్కా కె దర్మియాన్ మకామె అబ్‌వా పహూంచ్నె కె బాద్ బీమార్ హెూ గయీ. ఔర్ సఫర్ కె దౌరాన్ యహీం ఇంతెకాల్ ఫర్మా గయీ. వాలిద్ మొహతరమ్ కా తొ పెహెలె హీ ఇంతెకాల్ హెూ చుకా థా. మగర్ తక్‌దీర్ కా లిఖా హువా బెహెరె హాల్ పూరా హెూనా థా. కమ్‌సిన్ కీ ఇస్ ఉమర్ మెం ఆప్ కొ వాలిదా ముహతరమా కీ ఆగోషె షఫక్కత్ వ ముహబ్బత్ భీ ఛోడ్‌నీ పడీ. ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కీ వాలిద్ కీ బాందీ హజ్రత్ ఉమ్మె ఐమన్ (%) రజియల్లాహు అన్హా ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కొ లేకర్ మక్కా ముకర్రమా పహూంచీ ఔర్ దాదా అబ్దుల్ ముత్తలిబ్ కె హవాలా కర్‌దియా.

(%) ఉమ్మె ఐమన్ ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కె వాలిద్ హజ్రత్ అబ్దుల్లాహ్ కీ బాందీ థీ. ఆప్ కొ విరాసత్ మెం మిలీ థీ. ఆప్ నె ఉన్ కా నికాహ్ హజ్రత్ జైద్ రజియల్లాహు తఆలా అన్హు సె కర్ దియా థా. ఉమ్మె ఐమన్ హీ ఉసామా బిన్ జైద్ రజియల్లాహు తఆలా అన్హు కీ వాలిదా థీ.

దాదా భీ చెల్ బసె

ఫిర్ జబ్ ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఆఠ్ బరస్ కె హువె తొ ఖుదా కా కర్నా కె దాదా ముహతరమ్ కా సాయా ఎ రెహ్‌మత్ భీ సర్ సె ఉఠ్ గయా. జిస్ వక్త్ అబ్దుల్ ముత్తలిబ్ కా జనాజా లే జాయా జా రహా థా, అబ్దుల్లాహ్ కా యె ఆఠ్(8) సాలా

యతీమ్ వ యసీర్ బచ్చా జబ్ అప్నె దాదా కె జనాజె కె పీఛె పీఛె ఆఁసూ బహాతే హువే చెల్ రహా థా ఉస్ వక్త్ దునియా యె తొ దేఖ్ రహీ థీ కె ఉస్ కా అబ్ దునియా మెఁ ఏక్ గరీబ్ ఔర్ అయాల్‌దార్ చచా కె ఇలావా కోయీ సహారా నహీఁ రహా గయా. మగర్ యె కిసీ కొ నహీఁ మాలూమ్ థా కె జాహిర్ సహారోఁ సె పై దర్ పె మెహరూమ్ కీ జానే వాలా యె బచ్చా హీ బీమార్ ఇంసానియత్ కా మసీహా ఔర్ కయామత్ తక్ కె కంజోరోఁ ఔర్ యతీమోఁ కా సహారా హోనే వాలా హై. యె జొ కుఛ్ హో రహా హై ఉస్ కె రబ్ కీ తరఫ్ సె అజ్మ్ వ హౌసలా ఔర్ ఖుద్ ఏతెమాదీ వ ఖుదా పరస్తీ కీ తర్‌బియత్ కె గైబీ నిజామ్ కా ఏక్ హిస్సా హై.

<u>చచా కీ కిఫాలత్ మెఁ</u>

అబ్దుల్ ముత్తలిబ్ మర్తె వక్త్ ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కొ ఆప్ హీ కీ పసంద్ సె అప్నె బేటే అబూ తాలిబ్ కె హవాలే కర్‌కె ఉన్హేఁ ఖాస్ తౌర్ పర్ వసీయత్ కీ థీ కె ఇస్ బచ్చే కా జిస్ కె మాఁ బాప్ దోనోఁ ఇంతెకాల్ కర్ గయె ఖాస్ ఖయాల్ రఖియె. ఇస్లియె దాదా కె బాద్ ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ అప్నె చచా ఖాజా అబూ తాలిబ్ కె సాథ్ జిందగీ గుజార్నే లగె థె. చచా అబూ తాలిబ్ కె ఘర్ ముంతకిల్ హోనె కె బాద్ జబ్ ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నెఁ అప్నె చచా జాన్ కీ గుర్‌బత్ వ జుజ్ మఆషీ ఔర్ ఉస్ కె సాథ్ ఉన్ కె బుడాపా ఔర్ కమ్‌జోరీ కొ దేఖా తొ బహుత్ ముతఫక్కిర్ హువె. అప్నా గమ్ భూల్ కర్ చచా కీ మదద్ కర్నె కీ సోచ్ మెఁ లగ్ గయె. బిలా ఆఖిర్ ఇస్ నన్హీఁ సె ఉమర్ మెఁ జనానోఁ కె హౌసలోఁ కొ పీఛే డాల్ తె హువె మక్కా కె ఏక్ కబీలె వాలోఁ సె చెంద్ కిరాత్ (పైసె) పర్ ఉన్ కీ బక్రియాఁ చెరానె కా మామిలా తై కర్ లియా. ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ రోజానా ఉన్ కీ బక్రియాఁ చెరాతె ఔర్ షామ్ కొ ఉస్ కీ మజ్‌దూరీ అప్నె భూడె ఔర్ కమ్‌జోర్ చచా కె హవాలె కర్తె. తారీఖ్ బత్లాతీ హై కె అబూ తాలిబ్ అగర్ చె కె బాప్ కె ఇంతెకాల్ కె బాద్ మక్కా కె సర్‌దార్ చున్ లియె గయె థె మగర్ సర్‌దారె మక్కా కె బచ్చె ఉస్ వక్త్ తక్ అప్నె భూక్ మిటా నహీఁ పాతె థె జబ్ తక్ కె ఉన్ కా యతీమ్ వ కమ్‌సిన్ భతీజా అప్నీ మజ్‌దూరీ లాకర్ ఉన్ కొ నా దేతా థా. (%)

(%) ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కా యె బకరియాఁ చెలానా భీ కుద్‌రతీ తర్బియత్ కా ఏక్ తక్‌వియానీ హిస్సా థా. యె కామ్ అల్లాహ్ పాక్ నెఁ దీగర్ అంబియా సె భీ లియా హై.

Contd on Pg.No.27

మీ ప్రశ్నలు ~ మా జవాబులు

అమ్మాయి పెళ్ళి ముఖ్యమా లేక హజ్ చేయడం ముఖ్యమా?

ప్రశ్న: ఒకరి పై హజ్ విధి అయిపోయింది. కానీ అతడి అమ్మాయి పెళ్ళి వయసుకు వచ్చేసింది. అలాంటప్పుడు మొదట హజ్ చేయాలా లేక అమ్మాయి పెళ్ళి చేయాలా? అమ్మాయి పెళ్ళి చేస్తే ఉన్న డబ్బులు అయిపోయి హజ్‌ను పోస్ట్ ఫోన్ చేయాల్సి వస్తుంది. ఈ పరిస్థులలో ఏమి చేయాలో చెప్పగలరు.

జవాబు: అమ్మాయి పెళ్ళి కొరకు హజ్‌ను పోస్ట్ పోన్ చేయరాదు. ఎందుకంటే ఈ రోజుల్లో పెళ్ళిల్లలో మనము తప్పని సరి అనుకుని చేసే హంగులు, ఆర్భాటాలు మన షరియత్‌లో వాటికి ఏటువంటి స్థానం లేదు. అంతే కాక, వాటిని చేయడం మన షరియత్ పరంగా చూస్తే తప్పు మరియు నేరము. పెళ్ళి షరియత్ చేయాలోఎలా చేయాలో మన మత పెద్దలను అడిగి తెలుసుకోవాలి, లేకపోతే ఉర్దూ భాషలో రాయబడ్డ 'తౌహఫతుజ్ జౌజైన్' చదివి తెలుసుకోవాలి. ఇస్లాం మనకు నేర్పిన విధంగా పెళ్ళి చేయాలను కుంటే కనుక హజ్‌ను పోస్ట్ పోన్ చేయనక్కర్లేదు.

(ఈ విషయం ఖతీబె దెక్కన్ మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ గారు రాసిన 'షాదీ కా ఇస్లామీ తసవ్వుర్' అనే పుస్తకాన్ని చదివి కూడా తెలుసుకోవచ్చు)

అవిశ్వాసుల డబ్బుతో హజ్ చేయడం

ప్రశ్న: అవిశ్వాసుల డబ్బులతో హజ్ చేయవచ్చా లేదా?

జవాబు: అవిశ్వాసి డబ్బును హిబా చేస్తే కనుక ఆ డబ్బుతో హజ్ చేయవచ్చు.

నిషేదించబడిన(హరామ్) డబ్బుతో హజ్ చేయడం

ప్రశ్న: హరామ్(నిషేదించబడిన) డబ్బుతో హజ్ చేయవచ్చా?

జవాబు: హరామ్ డబ్బుతో హజ్ చేయకూడదు. ఒకవేళ ఆ డబ్బుతో చేస్తే కనుక హజ్ అవుతుంది కానీ మక్బూల్ హజ్ యొక్క పుణ్యం లభించదు.

మక్తబ్‌లో డబ్బులు ఇవ్వడం వల్ల ఎక్కువ పుణ్యాలు లభిస్తాయా లేక హజ్జె బదల్ చేయడం వల్లా

ప్రశ్న: మా అమ్మ చనిపోయింది. ఆవిడకు హజ్ చేయాలనే కోరిక ఉండేది. నేను ఆవిడ కొరకు ఏదైనా మంచి పని చేసి ఆవిడకు పుణ్యాలు లభించేలా చేయాలనుకుంటున్నాను. అందుకు నేను ఆవిడ బదులుగా హజ్జె బదల్ చేయించనా లేక మా ఊరి దగ్గరలో ఉన్న ఒక మక్తబ్ ఎందులోనైతే పేద విద్యార్థులు ఖుర్ఆన్

నేర్చుకుంటున్నారో దానికి సహాయం అందించనా? ఏ పని చేస్తే ఎక్కువ పుణ్యం లభిస్తుంది?

జవాబు: చనిపోయివారి పై హజ్ విధి కాలేదు. అంతే కాక వారికి పుణ్యాలు పంపడమే మన లక్ష్యమే కనుక ఏ మక్తబ్‌లోనైతే ఖుర్‌ఆన్ చదివించడం జరుగుతుందో, మరియు ఆ సంస్థ సహాయానికి అర్హులు అయితే కనుక, ఆ సంస్థకు డబ్బులిచ్చి దానిని డెవలప్ చేయడం వల్ల ఎక్కువ పుణ్యాలు లభిస్తాయి.

హజ్ చేసిన వారు చట్టానికి వ్యతిరేకంగా వస్తువులు తీసుకురావడం

ప్రశ్న: హజ్ చేసి తిరిగి వచ్చేవారు, చౌకగా దొరుకున్నాయని చాలా వస్తువులు తీసుకువస్తారు. ఉదాహరణకి బంగారం మెదలైనవి. కానీ సౌదీ చట్టం ప్రకారం కొంత మొత్తం కంటే ఎక్కువ దేశానికి బయట తీసుకువెళ్ళకూడదు. అలా చేస్తే ఇస్లామ్ పరంగా పాపమా?

జవాబు: ఎవరైనా ఒకరు సౌదీలో అడుగుపెడితే ఆ దేశ చట్టం ప్రకారం నడుచుకోవాలి.

హజ్ చేయడానికి వెళ్ళేవారిని వదలడానికి మహిళలు స్టేషన్‌లకు వెళ్ళడం

ప్రశ్న: హజ్‌కు వెళ్ళేవారిని వదలడానికి స్టేషన్‌లకు యువతులు మరియు ముసలివారు వెళుతూ ఉంటారు. ఇది సరియైనదేనా?

జవాబు: ఆడవారు ఆ పని కోసం వెళ్ళడం సరికాదు. వారు వెళ్ళకపోవడమే మంచిది.

హజ్ కోసం వెళ్ళేవారికి మరియు హజ్ చేసి వచ్చే వారి కొరకు 'నారె తక్బీర్' మరియు పూల దండలు

ప్రశ్న: హజ్ కోసం వెళ్ళేవారి కొరకు మరియు హజ్ పూర్తి చేసి తిరిగి వచ్చే వారి కొరకు 'అల్లాహు అక్బర్' అని బిగ్గరగా అనడం మరియు పూల దండలు వేయడం, పదిహేను ఇరవై సంవత్సరాల నుండి అందరిలో ఒక ఫ్యాషన్ అయిపోయింది.

జైద్ ఇలా చేయడం మక్రూహ్ (అయిష్టమైన చర్య) మరియు నలుగురుకి చూపించడానికి చేసే చర్యగా వర్ణిస్తాడు.

బకర్ అనే అతను దీనిని మంచి పని అని చెబుతాడు. ఇద్దరిలో ఎవరు కరెక్టు?

జవాబు: వాస్తవంగా 'నారె తక్బీర్' (అల్లాహు అక్బర్ అని బిగ్గరగా అనడం) షియాతె ఇస్లాం. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు గారి ఇస్లాం స్వీకరించినప్పుడు, అబూ జెహల్‌ను చంపినప్పుడు మొదలైన సందర్భాలలో నారె తక్బీర్ అనడం జరిగింది. కానీ, ఈ రోజుల్లో నలుగురికి మన స్థాయి తెలియజేయడానికే. అదీ హిందీ జనాలలో, కొన్ని సంధర్భాలలో ఎందుకు పనికి రాని టైమ్ పాస్

కార్యక్రమాలలో దీనిని ఎక్కువగా ఉపయోగించడం జరుగుతోంది. అందుకని దీనిని అనకపోవడమే మంచిది.

పూల దండలు వేయడం లేక వేయించుకోవడం మన పెద్దల విషయంలో ఎప్పుడూ జరుగలేదు. అల్లాహ్ తప్ప వేరే వారిని పూజించే వారు తమ తమ శిల్పాలకు పూల దండలు వేస్తారు. మరియు కొందరు తమ తమ కోరికలు తీరుతాయన్న ఆశతో సమాధులపై దండలు వేస్తారు. అలా అలా ముందుకు వెళ్తూ నాయకులు మరియు హజ్ నుండి తిరిగి వచ్చేవారికి పూల దండలు వేయసాగారు. ఇంతే కానీ ఈ పూల దండల చరిత్ర ఇంత కంటే ఒక్క పైసా కూడా ఎక్కువ కాదు.

అదే వాసన చూడడానికి ఎవరికైనా పూలు కానీ మరే ఇతర వస్తువులైనా ఇస్తే మంచిది. దానిని వద్దని వారించడం కూడా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి వ్యతిరేకమే.

హజ్ విధి పూర్తి చేసుకుని వచ్చిన తరువాత దావత్

ప్రశ్న: చాలా మంది హజ్ చేసి వచ్చిన తరువాత తమ తమ కుటుంబ సభ్యులకు మరియు స్నేహితులకు దావత్ ఇస్తారు. ఇది సరియైనదేనా? ఆ విందులో పాల్గొనవచ్చా?

జవాబు: హజ్ చేయడమనేది ఇస్లాం యొక్క ఒక విధి. దానిని చేయడమనేది ఒక పెద్ద పుణ్య కార్యం. అంతటి పుణ్యాన్ని ఆచరించానన్న సంతోషంతో ఎవరైనా పేదవారికి గానీ, తమ వారికి గానీ తినిపించినా లేక ఏదైనా గిఫ్ట్‌గా ఇచ్చినా, షరియత్ ప్రకారం అనుతించబడిన కార్యమే.

కానీ, కొన్ని చోట్ల ఇతరులకు తెలియజేయడానికో లేక ఇతరులకు తాము గొప్ప అని చూపించడానికో ఇలాంటివన్నీ చేయడం జరుగుతాయి. కొంతమందైతే ఇలా చేయడం తప్పని సరి అనుకునో లేక తినిపించకపోతే నలుగురూ ఏమనుకుంటారనుకునో తమ వద్ద డబ్బులు లేకపోయినా అప్పో సొప్పో చేసి లేక వడ్డీకి డబ్బులు అప్పుగా తెచ్చే ఈ తతంగాన్ని నడుపుతారు. ఇలా చేయడానికి ఇస్లామీ షరియత్‌లో ఎటువంటి అనుమతి ఇవ్వదు. అంతే కాక అలాంటి విందులో పాల్గొని తినడం, తినపించడం నుండి మనని మనము కాపాడుకోవాలి.

Contd from Page No.39

అందుకని వారి పని తగ్గించాలి. వారికి కూడా విశ్రాంతించడానికి సమయము అందించాలి. వారు కూడా ఇంత దూరం ప్రయాణించి హజ్ చేయడానికే వచ్చారు. అందుకుని వారికి కూడా ఈ ముఖ్యమైన ఆరాధనను సులభతరం చేయాలి. ఈ నియ్యత్‌తో కనుక మనము వారి పని సులభతరం చేసిన యెడెల, అల్లాహ్ మన పై తన కరుణా కటాక్షాలు కురిపిస్తాడు.

ఓ అల్లాహ్! మా అందరి పై నీ కరుణా కటాక్షాలు కురిపించు మరియు మేము చేసే ఈ హజ్‌ను సులభతరం చేయి. నీ సన్నిధానం పొందేలా చేయి. (ఆమీన్)

హజ్

అల్ హాజ్ మౌలానా అబ్దుల్ కరీమ్ పారేఖ్ సాహబ్

హజ్ ఒక విధి. ఇస్లాం యొక్క ఐదు పునాదులలో ఒక పునాది. ఎవరి వద్దతే హజ్ చేయడానికి కావలిసిన ధనం ఉందో వారిపై హజ్, విధి(తప్పక చేయవలసిన కార్యం). హజ్, జీవితంలో ఒక సారి చేయడమే విధి.

1. హజ్ – అల్లాహ్ యొక్క సాన్నిహిత్యం మరియు ప్రసన్నత పొందడానికి చేయాలి. ఇలాగే మనసులో హజ్‌కు వెళ్ళేవారు అనుకోవాలి అంటే నియ్యత్ చేసుకోవాలి. ఇంకా, ఓ అల్లాహ్! ఈ నా యొక్క ప్రయాణాన్ని సులభతరం చేయి మరియు నేను విజయవంతంగా హజ్ పూర్తి చేసుకునేట్లు ఆశీర్వదించు' అని ప్రార్థించుకోవాలి.

2. ప్రయాణానికి కావలసిన ఖర్చు తమ దగ్గర ఉండేలా చూసుకోవాలి.

3. ఉమ్రా యొక్క ఎహ్రామ్: తల స్నానం చేయండి, వజూ చేయండి. ఎహ్రామ్ వేసుకోండి. ఒకటి నడుమునకు చుట్టుకోండి. మరొకటి భుజాల పై వేసుకోండి. తల పై టోపీ వగైరా పెట్టుకోవద్దు. హవాయి చెప్పల్ లాగా ఉండే చెప్పులు వేసుకోండి.

4. హజ్ లో మూడు రకాలు ఉన్నాయి. అందులో మీరు తమత్తో హజ్ చేయండి. అలా చేయడం సులభతరం.

5. మొదట ఉమ్రా నియ్యత్ చేసుకుని ఎహ్రామ్ కట్టుకోండి. ఉమ్రా చేసి మక్కాలో ఉండండి. హజ్ సమయం ఆసన్నమైనపుడు మీరు హజ్ నియ్యత్‌తో ఎహ్రామ్ కట్టుకోవాలి.

6.హజ్ రకాలు: మొదటిది హజ్జె ఇఫ్రాద్: అంటే ఒక్క హజ్ మాత్రమే చేయడం. ఇందులో ఉమ్రా చేయకపోవడం. ఇందులో హాజీ హజ్ కంటే ముందు ఉమ్రా చేయడు. అంటే ఎహ్రామ్ కట్టుకుని బయల్దేరే సమయం నుండి హజ్ అయ్యే వరకు ఎహ్రామ్ యొక్క రూల్స్ పాటించాల్సి వస్తుంది. (మొదటి నుండి ఆఖరు వరకు ఎహ్రామ్ నిబంధనలు పాటించవలసి వస్తుంది. ఇది మామూలు ప్రజలకు కష్టమైనదే. అందుకే తమ జీవితాలను ఎవరైతే నియమ నిష్ఠలతో గడుపుతారో వారే ఈ హజ్ యొక్క నియ్యత్ చేసుకుంటారు)

7. హజ్ యొక్క రెండో రకం: హజ్జె కిరాన్: ఇందులో హాజీలు ఉమ్రా మరియు హజ్ యొక్క నియ్యత్‌లతో ఎహ్రామ్ ఒకేసారి కట్టుకుంటారు. తరువాత కాబాకు చేరి మొదట ఉమ్రా చేస్తారు మరియు తరువాత హజ్ సమయం వచ్చేవరకు ఎహ్రామ్ వేసుకునే ఉంటారు. మరియు ఇదే ఎహ్రామ్ వేసుకుని 8 జిల్ హిజ్జ రోజున మినా చేరుకుంటారు. అలా హజ్ యొక్క మిగితా రుకున్‌లన్నీ పూర్తి చేసుకుని ఎహ్రామ్ తీసి దాని నిబంధనల నుండి బయటకు వస్తారు. హజ్ యొక్క

ఈ రకం కూడా మామూలు ప్రజల కోసం కష్టతరమైనదే. ఎందుకంటే మక్కా చేరిన తరువాత హజ్ వరకు ఎహ్‌రామ్‌లోనే ఉండాలి మరియు ఆ నిబంధనలు పాటిస్తూ ఉండాలి.

8. మూడవ రకం: హజ్జె తమత్తొ: మొట్ట మొదట తమత్తొ నియ్యత్ చేసుకుని ఎహ్‌రామ్ వేసుకున్న తరువాత మక్కా చేరుకుని మొదట ఉమ్రా చేసి, పూర్తి చేసిన తరువాత ఎహ్‌రామ్ మరియు దాని నిబంధనల నుండి వేరు కావచ్చు. హజ్ సమయం ఆసన్నమయ్యేంత వరకు ఎహ్‌రామ్ వదిలి ఉండవచ్చు.

9. ఇప్పుడు హాజీ 8 జిల్ హజ్జా తేదీన హజ్ నియ్యత్ చేసుకుని ఎహ్‌రామ్ కట్టుకుని హజ్ కోసం మినా చేరుకుంటాడు. తారువాత మిగిలిన అన్ని రుకున్‌లు పూర్తి చేస్తాడు.

10. హజ్జె తమత్తొ చేసేవారు, హజ్ యొక్క ఎహ్‌రామ్ మక్కా నుండే వేసుకోవచ్చు. మిగితా వారిలా మక్కా సరిహద్దుల బయటకు వెళ్ళి ఏదైనా <u>మీకాత్</u> నుండి ఎహ్‌రామ్ కట్టుకోవలసిన అవసరం లేదు.

11. ఉమ్రా తరువాత నుండి హజ్ వరకు మక్కాలోని సదుపాయాలను మరియు స్వాతంత్ర్యాన్ని ఉపయోగించుకున్నారు కనుక, హజ్ సమయంలో <u>ఖుర్బానీ</u> ఇవ్వవలసి ఉంటుంది. ఒకవేళ ఖుర్బానీ చేయవలసిన జంతువు కొనే స్థోమత లేకపోతే కనుక 10 రోజులు ఉపవాసం ఉండాలి.

ఖుర్‌ఆన్ కరీమ్, సూరహ్ బకరహ్: 196 ఆయత్‌లో ఇలా పేర్కొనబడినది:

<u>‘ ఫమన్‌ తమత్తఅ బిల్ ఉమ్‌రతి ఇలల్ హజ్జి ఫమస్ తైసర మినల్ హద్‌య్. ఫమల్లమ్ యజిద్ ఫ సియాము సలాసతి అయ్యామిన్ ఫిల్ హజ్జి వ సబ్‌అతిన్ ఇజా రొజత్‌తుమ్. తిల్‌క అషరతున్ కామిలహ్ ’</u>

అనువాదం: ఎవరైనా ఉమ్రాని హజ్‌తో కలిపి లాభం పొందాలంటే, ఒక ఖుర్బానీ ఇవ్వండి, ఎవరికైతే ఖుర్బానీ లభించలేదో, వారు హజ్ దినాలలో 3 రోజులు ఉండాలి మరియు ఇంటికి తిరిగి వచ్చిన తరువాత 7 రోజులు రోజా ఉండాలి. మొత్తం పది కింద లెక్క.

12. ఎవరికైతే ఖుర్బానీ లభించలేదు, వారు 6, 7, 8 జిల్ హజ్జా తారీఖులలో రోజా ఉండడం మంచిది లేకపోతే 7, 8, 9 తారీఖులలో. 10వ తేదీన రోజా ఉండకూడదు(పండుగ రోజు కాబట్టి).

ఎవరైతే ఖుర్బానీ చేస్తారో వారు రోజా ఉండనవసరం లేదు.

13. హజ్జె తమత్తొ యొక్క నియ్యత్ చేసుకున్న వారు ఏ ఎయిర్ పోర్ట్ నుండి బయలు దేరతారో అక్కడ ఉమ్రా నియ్యత్ తో ఎహ్‌రామ్ వేసుకోవాలి.

ఆ సమయం నుండి <u>తల్బియా</u> చదువుతూనే ఉండాలి.

<u>తల్బియా:</u> లబ్బైక్. అల్లాహుమ్మ లబ్బైక్. లబ్బైక్ లా షరీకలక లబ్బైక్. ఇన్నల్ హమ్‌ద వన్ నిఅమత లక వల్ ముల్‌క్. లా షరీక లక్.

<u>అనువాదం:</u> నేను హాజరు అయ్యాను. ఓ అల్లాహ్! నేను హాజరు అయ్యాను. నీ సన్నిధానంలో హాజరు అయ్యాను, నీకు సాటి ఎవరూ లేరు. కచ్చితంగా పొగడ్తలకు మరియు కృతజ్ఞతలకు అర్హుడవు నీవే. కరుణా కటాక్షాలు కురిపించు వాడవు నీవే. రాజసం అంటే నీదే మరియు నీకు సరి సాటి ఎవరూ లేరు.

విమానంలో కూర్చుని తల్బియా చదువుతూ ఉండండి. అల్లాహ్‌ను కీర్తిస్తూ ఉండండి. ఇస్తిగ్ఫార్ చేస్తూ ఉండండి. కొట్లాట, వాగ్వివాదం ఎట్టి పరిస్థితులలోనూ చేయకండి. ఎవరైనా మీకు కష్టం కలిగిస్తే ఓర్పు వహించండి. అరవకండి. నమాజులు సమయానికి చదవండి. ఎల్లప్పుడూ వజూతో ఉండేట్టు చూడండి. దీని వల్ల నమాజు చదవడం సులభం అవుతుంది.

14. సౌదీలో దిగేటప్పుడు బిస్మిల్లాహ్ అని దిగండి. తోపులాడ కుండా, ఒక వరుస క్రమంలో నడవండి. తల్బియా చెవడం ఆపకండి. చదువుతూనే ఉండండి. సౌదీలో దిగగానే అక్కడున్న గడియారపు సమయంతో మీ చేతి గడియారాన్ని సరి చేసుకోండి.

15. తమ తమ సామాను ఒక చోట చేరుకున్నాక వాటి పై తమ పేరు, అడ్రసు వగైరా రాసి ఒక చోట పెట్టుకోండి. పేర్లతో పాటు, ఊరు పేరు మరియు మన దేశం పేరు రాయడం మర్చిపోకండి.

16. పండిన పళ్ళు, పండిపోయిన ధాన్యాలు ఎటువంటి పరిస్థితులలో తీసుకు వెళ్ళకండి. పచ్చుళ్ళ వగైరా ఏ ఆఫీసరు అయినా చూస్తే దానిని తీసుకుని చెత్త బుట్టలో పడేస్తారు.

(మన దేశంలోని కొందరు మనల్ని చెడు దారి పట్టించడానికి రకరకాల తప్పుడు మాటలు చెబుతూ ఉంటారు మరియు తప్పుడు లిటరేచర్ పంపిణీ చేస్తూ ఉంటారు. మక్కా, మదీనాలోని ఇమామ్‌లను కాఫిర్‌లని అంటారు, వారి వెనుక నమాజు అవదు అని అంటారు, విడిగా నమాజు చదువుకోవాలి అని చెబుతారు. ప్రేమగా మాట్లాడుతూ తాము నడుస్తున్న తప్పుడు దారిలో మిమ్మల్ని కూడా నడిపించాలని చూస్తూ ఉంటారు. ఇది అలా, ఇది ఇలా అని వాగ్వివాదం చేస్తూ ఉంటారు. మీరు అలాంటి విషయాలలో తల దూర్చకండి.)

17. జిద్దాహ్ ఎయిర్ పోర్ట్‌లో దిగిన తరువాత మీ పని సొంతంగా చేసుకోవడానికి ప్రయత్నించండి. మీ సామాను గానీ, బాంక్ నుండి డబ్బులు తీసుకురావడానికి వేరే వారిని పంపకండి. మన పని మనము చేసుకోవడమే మంచిది. కొత్త ప్రదేశం. ఎవరినీ నమ్మకండి. ఎవరినీ అనుమానించకండి. మన పని మనము చేసుకుంటే మంచిది.

18. మక్కా దగ్గర అవుతున్న కొద్దీ మన మనసులో ఎన్నో భావాలు చిగురిస్తూ ఉంటాయి. మన మనసు మనలో ఉండదు. అదీ కాక దూరం నుండి కాబా యొక్క మినారులు కనిపిస్తూ ఉంటే ఏమి చేయాలో అస్సలు అర్థం కాదు. దగ్గర అవుతున్న కొద్దీ, ఆ దుఆ చేద్దాం ఈ దుఆ చేద్దాం అని నెలల తరబడి ఆలోచించుకున్నవన్నీ కూడా గుర్తుకు రావు. అన్నీ మరచి పోతాము.

19. మక్కా చేరుకోగానే ఆందోళనకు, ఉత్సుకతకు గురి కాకుండా మనస్సులోనే ప్రార్థనలు

చేసుకుంటూ గడపండి. తొంగి తొంగి చూడడానికి తొందర పడకండి. హడావిడిలో ఏమి చేయాలో అర్థం కాదు.

20. మక్కా చేరిన తరువాత మన సామానును, పాస్‌పోర్ట్‌లను జాగ్రత్త పరచిన తరువాత, ముందుగా కాలకృత్యాలు తీర్చుకుని, స్నానం చేయాలనిపిస్తే స్నానం చేసి, వజూ చేసుకుని కాబా వైపు బయలు దేరండి. ఇక్కడ ఒక చిన్న విషయం. అక్కడ వందలాది బాత్‌రూమ్‌లు ఉంటాయి. అందరూ మొదట ఉన్న బాత్‌రూమ్‌లను ఉపయేగించడానికే ప్రయత్నిస్తుంటారు. అందుకే వాటి దగ్గర ఎక్కువ మంది లైన్ కట్టి ఉంటారు. మీరు కొంచెం ఓపిక చేసుకుని ముందుకు వెళితే తర్యాతి బాత్‌రూమ్‌లు ఖాళీగా ఉంటాయి. వీటిని మీరు ప్రశాంతంగా, ఎటువంటి గొడవ లేకుండా ఉపయోగించుకోవచ్చు.

21. కాబా మీద మీ చూపు పడగానే, మీ ప్రార్థనలు ఆలకించే సమయం ఆసన్నమయింది అన్న మాట. ఆ సమయంలో ఏమీ గుర్తుకురావు కనుక ఒక ప్రార్థన చేయడానికి ప్రయత్నించండి. 'ఓ అల్లాహ్! నేను అడగబోయే ప్రార్థనలను మన్నించి, నా కోసం ఏవి మంచితే వాటిని అనుగ్రహించండి' అని వేడుకోవాలి.

22. తరువాత తవాఫ్ చేయండి. కాబాకు తీర్పు దిక్కున ఉన్న హజ్‌రె అస్వద్ (నల్లటి రాయి) ఉంటుంది. దానిని ముద్దాడి తవాఫ్ ఆరంభించాలి. ముద్దాడే ఛాన్స్ దొరక్కపోతే దూరం నుండే చేతులు ఎత్తి దాని వైపు చూపుతూ బిస్మిల్లాహి అల్లాహు అక్బర్ అని పలికి తవాఫ్ మొదలు పెట్టాలి. అలా తవాఫ్ చేస్తూ హజ్‌రె అస్వద్ వచ్చినప్పుడల్లా ఇలాగే చేయాలి. అలా తవాఫ్ పూర్తి చేయాలి.

23. కాబా తలుపులు మరియు హజరె అస్వద్ మధ్య ఉన్న ప్రదేశాన్ని ముల్‌తజమ్ అంటారు. సులభంగా దూఆ చేసే చాన్స్ దొరికితే అక్కడ కూర్చుని దుఆ చేయండి. అలాగే సులభంగా అవకాశం లభిస్తే కాబా యొక్క గుమ్మాన్ని(చౌకట్)ని పట్టుకుని దుఆ చేయండి. అవకాశం దొరకకపోతే ఒకరిని మరొకరు తోసుకోకండి. ఎందుకంటే ఒక ముస్లిమ్ మరొక ముస్లిమ్‌నకు ఎటువంటి కష్టం కలిగించకూడదు. అలా చేస్తే చాలా పెద్ద నేరం. ఆలోచించండి. హజ్ వంటి ఆరాధన చేయడానికి వెళ్ళి నేరాలను మూటగట్టుకుని రావడం ఎంతటి మూర్ఖత్వం. అల్లాహ్ మనందరిని అటువంటి పనులనుండి దూరంగా ఉంచుగాక.

24. తవాఫ్ తరువాత 'మకామ్ ఎ ఇబ్రాహీమ్' వద్ద రెండు రకాతుల నమాజు చేయాలి. ఇదే విషయం ఖుర్‌ఆన్‌లోని సూరహ్ బకరహ్ 125వ ఆయత్‌లో చెప్పబడిఉంది. దీనికి అటూ ఇటుగా ప్రదేశం దొరికితే అక్కడ రెండు రకాతుల 'వాజిబుల్ తవాఫ్' నమాజు చదవాలి.

25. ఎలా వీలు దొరికితే అలా, ముల్తజమ్, బాబె కాబా(కాబా యొక్క గుమ్మం), హతీమ్(కాబా ప్రదేశం, కొంత ప్రదేశంలో కట్టడం జరగలేదు. కొంచెం లోపల మరి కొంచెం బయట ఉన్నది) లలో దుఆ చేయండి.

26. ఇక్కడకు తవాఫ్ ఒక్కటే అయ్యింది. ఉమ్రా అవ్వలేదు. ఇక్కడ జమ్‌జమ్ అని ఒక బావి ఉంది. ఈ లోకంలోని సముద్రాల కంటే ఎక్కువ నీరు ఇక్కడ ఊరుతూనే ఉంటుంది. అక్కడ సౌకర్యార్థం జమ్‌జమ్ యొక్క పైపులైనులు వేసారు మరియు టాప్‌లుకూడా ఉన్నాయి. వాటి ద్వారా స్వచ్ఛమైన జమ్‌జమ్‌ను తనివి తీరా త్రాగండి.

27. ఇప్పుడు సయీ చేయాలి. అంటే సఫా మరియు మర్వా అనే రెండు కొండల మధ్య నెమ్మదిగా పరుగు పెట్టాలి. ఈ రెండు కొండలు ఇప్పుడు కనిపించవు. హజ్ వచ్చే వారి సౌకర్యార్థం దాని చుట్టూ కట్టడాలు ఉన్నాయి. అక్కడ బోర్డు మీద రాసి ఉన్న చోటనే సయీ చేయాలి.

1) సఫా నుండి మర్వా 2) మర్వా నుండి సఫా

3) సఫా నుండి మర్వా 4) మర్వా నుండి సఫా

5) సఫా నుండి మర్వా 6)) మర్వా నుండి సఫా 7) సఫా నుండి మర్వా

ఇప్పుడు మీ సయీ అయిపోయింది. ఇప్పుడు ఇక్కడ ఎంతగా ప్రార్ధనలు కోరకోగలిగితే అన్ని కోరుకోండి. తరువాత ఇప్పుడు మీరు గుండు చేయించుకోవాలి. మగవారు గుండు గీయించుకోవాలి మరియు ఆడవారు తమ జుట్టు నుండి ఒక ఇంచ్ పొడవు జుట్టు కత్తిరించుకోవాలి. మగవారిలో కొందరు గుండు గీయించుకోకుండా జుట్టును తగ్గిస్తారు. వారు వారు అనుసరించే ఇమామ్ మరియు పద్ధతుల బట్టి అలా చేయవచ్చు.

28. వారిని చూసి అలా చేయకూడదు, గుండే గీయించుకోవాలి అని వాగిస్తూ కూర్చోకుండా, మనకు మన పెద్దలు ఎలా చేయమన్నారో అలా చేస్తూ గడిపేయాలి. ఇతరులను చూసి కొత్త విషయాలను నేర్చుకోకూడదు. మరియు మనము నేర్చుకున్నదే కరక్టు అని వాదిస్తూ కూర్చోకూడదు. అర్ధం చేసుకోవలసిన విషయం ఏమిటంటే, అక్కడ ప్రపంచం నలు మూలల నుండి వస్తారు. వారి అలవాట్లు వేరుగా వుంటాయి. వారు వారు అనుసరించే పద్ధతులు వేరుగా ఉంటాయి. అందుకని, మూర్ఖంగా ప్రవర్తించకుండా మనము నేర్చుకున్న వాటిని అమలు చేస్తూ గడిపేయాలి. ఇతరులకు బోధించడానికి ప్రయత్నించకండి. మిడిజ్ఞానంతో మనము ఇతరులకు ఏమి నేరిపంచగలం.

29. ఇక హజ్ దినం వచ్చే వరకు మక్కాలో ఉంటే కనుక ఒక టైమ్ టేబుల్ ప్రకారం మీ దిన చర్యలను పాటించండి. ప్రొద్దున్నే 3 గంటలకు లేవండి. కాలకృత్యాలు, స్నానం మొత్తం పూర్తి చేసుకుని కాబాకు చేరుకొని 'తహజ్జుద్' నమాజులు చదవండి. ప్రార్ధనలను చేయండి. కోరికలను వేడుకోండి. అలా ఫజర్ అజాన్ వరకు గడపండి. అజాన్ అయిన తరువాత సున్నత్ నమాజు చదివి ఫజర్ కోసం వేచి వుండండి.

30. ఫజర్ నమాజు తరువాత తవాఫ్ చేయండి. ఏడింటి వరకు తవాఫ్ చేసిన తరువాత కొంచెం అక్కడే సేద తీరండి. తరువాత లేచి అక్కడి నుండి హొటల్‌కు బయలు దేరి వెళ్ళండి. దారిలో దొరికే వస్తువులను తీసుకుని హొటల్‌కు వెళ్ళి ఫలహారం చేసి కొంచెం సేపు పడుకోండి.

మళ్ళీ పదకొండు గంటల సమయంలో లేచి, తయారు అయ్యి కాబాకు వెళ్ళి తవాఫ్ చేయండి. తరువాత జొహర్ నమాజు చదివి మళ్ళీ తవాఫ్ చేయండి. మిట్ట మధ్యాహ్నం వేళ కూడా కాబాలోని రాళ్ళు వేడిగా ఉండవు. తరువాత మళ్ళీ హొటల్‌కు వెళ్ళి మధ్యాహ్నపు భోజనం చేసి పడుకోండి. తిరిగి మూడింటికి లేచి మంచిగా తయారు అయ్యి కాబాకు అసర్ అజాన్ అయ్యేలోపే చేరుకోండి. ఎందుకంటే ఇప్పుడు అసర్ నుండి రాత్రి ఇషా వరకు అదే వజూతో కాబాలో గడపాలి కనుక. ఇషా తరువాత మళ్ళీ తవాఫ్ చేసి హొటల్ వచ్చి పడుకోండి. ఇలా, హజ్ మొదలయ్యే వరకు ఈ దిన చర్యను పాటించడానికి ట్రై చేయండి.

31. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. నమాజులకు వెళ్ళేవారు, అజాను కాబాలో ప్రవేశించి వనేలా తమ తమ దిన చర్యలను ప్లాన్ చేసుకోవాలి. అలాకాక అజాన్ విన్నతరువాత నమాజు కోసం బయలు దేరుతే, నమాజు రోడ్డుపై చదవాల్సి వస్తుంది. ఇంతా ఖర్చు చేసి, కష్టాలకోర్చి ఇంత దూరం ప్రయాణించి వచ్చి ఉన్న కొద్ది రోజులు కూడా కాబాలో నమాజు చదవకపోతే ఎంత దురదృష్టకరం.

32. ఇంతకు ముందు కూడా చెప్పినట్లుగా ఎవరికీ ఎటువంటి కష్టం కలిగించకుండా ఉండడానికి ప్రయత్నించాలి. ఇస్లాంలో 70కి పైగా భాగాలు ఉన్నాయి. చివరది ఏమనగా, దారి మధ్యలో ఉన్న ప్రతీ చిన్న అడ్డంకాన్ని తొలిగించడం. అలా చేయని వాడు ఇస్లాంను పాటించేవాడు కాదు అని చెప్పబడింది. ఇంత శ్రద్ధ మనపై ఉంచిన మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి, మనము ఇతరులకు కష్టం కలిగించామన్న విషయం తెలిసినచో ఎంతగా బాధ పడతారు. అందుకే ఈ అతి ముఖ్యమైన ఆరాధనను శ్రద్ధగా, ఓర్పుతో ఆచరించాలి. ఎల్లప్పుడూ ఒక విషయం గుర్తుపెట్టుకోండి. 'నేను ఎల్లప్పుడూ అల్లాహ్ యొక్క నిఘాలో ఉన్నాను. నేను ఆచరించే అన్ని పనుల వల్ల అల్లాహ్‌ను ప్రసన్న పరచాలి. నన్ను, నా కార్యలను ప్రళయ దినాన చూసి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు సంతోషించాలి అని ప్రతీ నిమిషం మనసులో ఉంచుకోవాలి.

33. మరొక ముఖ్యమైన మాట. మనము హజ్ వెళ్ళి ఏవేవో వస్తువులు కొంటాము. ఇది అది అని రకరకాల వస్తువులు కొంటూ ఉంటాము. ఒకటి, ఆ వస్తువులు కొనడానికి సమయం వృధా అవుతుంది. రెండోది, ఆ వస్తువులను అక్కడ కొనకుండా ఉంటే, డబ్బులు చాలా ఆదా అవుతాయి. ఆ డబ్బులతో అక్కడ సులభంగా దొరికే పండ్లు, బేకరీ ఐటమ్స్, కూరలు కొనుక్కుని టైమ్ తింటూ సమయాన్ని వృధా చేయకుండా ప్రార్థనలతో గడపవచ్చు. ఇలా చేయడం మన ఆడవాళ్ళకు పని తప్పి సులభంగా ప్రార్థనలు చేసుకోగలుగుతారు. లేక పోతే వారికి చాలా ఇబ్బంది ఎదురవుతుంది. వంట వార్పు చేయాలి, తిరిగి ప్రార్థనలు చేయాలి అంటే అలసి పోతారు. అందులో ప్రయాణ బడలిక, వాతావరణ మార్పు వగైరా చాలా విషయాలు ఉంటాయి. Contd on Page No.33

LOOKING FOR AN ENGLISH MEDIUM SCHOOL
IN
ISLAMIC ATMOSPHERE

ASHRAF MODEL SCHOOL

(Recognised by Govt. of A.P)

an initiative by mohd abdul qavi

Goverment prescribed Syllabus along with

Al-QURAAN AND AHADEES

Under the aegis of
Idara Ashraful Uloom Trust, Hyderabad

(HOSTEL FACILITY AVAILABLE)

Contact: The Principal, AMS, Khaja Bagh Colony, Near Padmavathi Girls Junior College, Saidabad, Hyd-59. Phone:040-64561251

Printed, Published and Owned by Mohd Abdul Qavi, 17-1-391/M/13, Khaja Bagh, Saidabad Colony, Hyderabad - 59
Published from Idara Ashraful Uloom Trust, 17-1-391/M/13, Khaja Bagh, Saidabad, Hyderabad - 59
Printed at Printline Printers, 3-6-753/1, Himayath Nagar, Hyderabad - 29
Editor: Mohammed Omar Farooq